[PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD]

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — సోమవారం — 20-12-82 — సంపుటం: 65 — సంచిక: 256 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఇంటర్ సైన్స్ విద్యార్థులారా!
మీరు ఇంతవరకు కనీ వినని "వింతలు—విశేషాలు" కల 20 పేజీల పుస్తకానికి 50 పైసలు చార్జి వెంటనే పంపండి. జనవరి 1 తర్వాత పంపబడును. కాపీలు కొద్దిగా కలవు.
వివరాలకు:—
రవి కళాశాల: బ్రాడీపేట, గుంటూరు—2.


సంవత్సరాలుగా అందరూ మెచ్చిన బనియన్ 'ఛాంపియన్'
ఆంధ్రప్రదేశ్ లో ఏజంట్లు: ప్రభాకర టెక్స్‌టైల్ ఏజన్సీస్, విజయవాడ-1.

త్వరలో జాతీయ ఇంధన సంఘం

బొంబాయి, డిశంబర్ 19: ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వీలుగా సమగ్రమైన జాతీయ ఇంధన విధానాన్ని రూపొందించడానికి ఒక జాతీయఇంధన సంఘాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని కేంద్ర ఇంధనశాఖమంత్రి శ్రీ శివశంకర్ చెప్పారు.

బొంబాయి పి.సి.సి.(ఐ) ఇంధనంపై ఏర్పాటుచేసిన జాతీయసదస్సును ప్రారంభిస్తూ, ఇంధనాన్నిపొదుపుచేసుకునేందుకు మరింత సునంయోజితమైన కృషి జరగాలని ఆయన కోరారు. ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఇంధనానికి డిమాండ్‌ను తగ్గించేందుకు కృషి జరగాలి. చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు దేశంలో చమురు ఉత్పత్తికీ, చమురు బావుల అన్వేషణ కార్యక్రమాన్ని ఉధృతం చేయాలని మంత్రి శ్రీ శివశంకర్ కోరారు.

రైలు మార్గాల విద్యుదీకరణను ఉధృతం చేయడం ద్వారాను, డీసెల్ పంపుసెట్ల స్థానే కరెంట్ పంపుసెట్లను తీసుకురావడం ద్వారాను, చమురుతో కాల్చే బాయిలర్ల స్థానే టర్బో - ఛార్జి ఇంజన్‌లు పెట్టడం ద్వారాను చమురుకు డిమాండ్‌ను పరిమితం చేయడానికి ప్రభుత్వం ఈ పరకే చర్యలు తీసుకుంది. గత రెండు ఏండ్లు జరిగిన కృషి ఫలితగా 1985 నాటికి 216 లక్షల టన్నుల లక్ష్యాన్ని మించి చమురు ఉత్పత్తిని సాధించగలము. ఇది 300 లక్షల టన్నులు వుంటుంది. ఫలితంగా ప్రస్తుతం 60 శాతంగా వున్న చమురు దిగుమతులు 30 శాతం తగ్గుతాయని శ్రీ శివశంకర్ అన్నారు.

వంట చెరకు కొరతను తీర్చేందుకు సామాజిక అడవుల పెంపక కార్యక్రమాన్ని చేబట్టాము. 20 ఏండ్ల తరువాత సూర్యరశ్మినుండి, గాలినుండి ఇంధనమును ఉత్పత్తి చేసే కార్యక్రమాలు ఫలవంతం అవుతాయి అని ఆయన అన్నారు.

భారత ప్రతినిధివర్గం మాస్కో చేరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 19: సోవియట్ యూనియన్ 60 వ వార్షికోత్సవాలకు లోక్‌సభ స్పీకరు శ్రీ బలరాం జాఖర్ నాయకత్వం కింద బయలుదేరిన ప్రతినిధివర్గం మాస్కో చేరుకుంది. బీహార్ ముఖ్యమంత్రి డా. జగన్నాథ్ మిశ్రా మాస్కోలోని భారత రాయబారి శ్రీ విష్ణు అహూజా ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

సరిహద్దుగాంధీ అరెస్టు

న్యూఢిల్లీ, డిశంబర్ 19: పక్తూన్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను నిన్న పాకిస్తాన్‌వాయవ్యప్రాంతపు పోలీసులు అరెస్టు చేశారు.

సరిహద్దు గాంధీ అక్కడి చుట్టు ప్రక్కల ప్రాంతాలలో అనేక బహిరంగ సభలలో ప్రసంగించవలసి ఉంది.

పెషావర్‌లోని ఆయన ఇంటికి పోలీసు డిప్యూటీ కమీషనర్ వెళ్ళి బయటికి రావాల్సిందిగా కోరగా గఫార్ ఖాన్ బయటికి వచ్చారు. పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. (హి.స.)

బరోడాలో 39 మంది అరెస్టు

బరోడా, డిశంబరు 19: బరోడాలో ఒకరోజు ప్రశాంతంగా గడిచినా తిరిగి అక్కడక్కడ అల్లర్లు పొడసూపాయి. పాన్‌షాపును కొందరు దుండగులు తగలబెట్టారు. కర్ఫ్యూ సడలించిన సమయంలో ఇనపపూచ దెబ్బతిన్న పదేండ్లబాలికను ఆసుపత్రిలో చేర్చారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. భారత్ పెట్రో కెమికల్స్ కార్పొరేషన్ పి.ఆర్.ఓ.ను ఎవరో ఇనపపూచతో కొట్టారు. ఆయన చికిత్సానంతరం డిస్చార్జ్ అయ్యారు. కర్ఫ్యూనుమీరిన 39 మందిని పోలీసులు అరెస్టుచేశారు. మరో 7గురు అరాచక వ్యక్తులను నిర్బంధించారు.

త్రిపుర మంత్రిపై హత్యా ప్రయత్నం

అగర్తల, డిసెంబరు 19: త్రిపుర సంక్షేమ మంత్రి శ్రీ దశరథ్ దేవ్‌పై హత్యా ప్రయత్నం జరిగినప్పటి నుండి అందరి మంత్రులకు, రాజకీయ నాయకులకు రక్షణ కల్పించబడింది. ఉగ్రవాదులు కొన్నాళ్ళనుంచి శ్రీ దేవ్‌ని హత్య చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన కారు ముందు పెద్ద బాంబు వేశారు. ఆయన తప్పించుకొన్నారు. ఆయన డ్రైవరు, సెక్యూరిటీ ఆఫీసరుకి స్వల్ప గాయాలు తగిలాయి.

సినిమా టికెట్ల బ్లాక్‌మార్కెటీర్ల అరెస్టు

హైదరాబాదు, డిశంబరు 19: నగరంలోని రామకృష్ణ సినిమా థియేటర్‌లో సినిమా టిక్కెట్లను బ్లాక్ మార్కెట్ చేస్తున్నారన్న ఆరోపణపై షకీల్ మహ్మద్, మహ్మద్ మహమూద్‌లను అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్దనున్న 15 సినిమా టిక్కెట్లను స్వాధీనం చేసుకొన్నారు.

వారిపై కేసును నమోదు చేసుకొని, ఆ థియేటర్‌లలో సినిమా టిక్కెట్లను బ్లాక్‌మార్కెట్ చేస్తున్న ఇంకా కొంతమందికోసం సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ కాజం అలీ తన బృందంతో గాలిస్తున్నారు. (హి. స.)

రామన్నపంతులు మృతి

విజయవాడ, డిశంబరు 19: రంగస్థల నటుడు, రేడియో కళాకారుడు శ్రీ చిన్నకోట రామన్న పంతులు (62) నేటి మధ్యాహ్నం యిక్కడ మరణించారు.

వీరు మూడు దశాబ్దాలపాటు ఎన్నో నాటకాలలో వేషాలు వేశారు. ఎన్నో నాటకాలకు దర్శకత్వం వహించారు. అనేక రేడియో కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఇంటర్ 2 వ సం॥ పరీక్షా ఫలితాలు లోపలి పేజీలలో

కలైడోస్కోప్

క్లాసికి నచ్చితే సరిపోయిందా? మన పార్టీ 'మాస్'కి నచ్చాలయ్యా!

జనవరి 2నుంచి ఆర్.టి.సి.లో సమ్మె

హైదరాబాదు, డిశంబరు 19: జనవరి రెండవ తేదీనుంచి నిరవధిక సమ్మెకు తమ యూనియన్ నిర్ణయించినట్లు ఆర్.టి.సి. నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమోహనరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 29 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు ప్రారంభిస్తారు.

హెచ్.ఆర్.ఎ. చెల్లింపు, కరవు భత్యం బకాయిల చెల్లింపు, టికెట్‌కొనే బాధ్యత ప్రయాణికునిపైనే వుండే నిబంధన అర్థిరంగా అమలు తదితర డిమాండ్లపై నేషనల్ మజ్దూర్ యూనియన్ ఈ సమ్మె తలపెట్టారు.

కందులు, మినుములు పెసల ధరల పెంపు

న్యూఢిల్లీ, డిశంబరు 19: 1982—83 మార్కెట్ సీజన్‌కు కందులు, మినుములు, పెసల మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. కందుల కనీస మద్దతు ధరను క్వింటాల్ 1కి రు 190 నుండి రు215లకు మినుముల ధరను రు 200 నుండి రు 230లకు పెసల ధరను రు200నుండి రు 240 లకు పెంచినట్లు ప్రకటించడం జరిగింది.

అసెంబ్లీకి 800 మంది ఇండిపెండెంట్ల పోటీ

హైదరాబాదు, డిశంబరు 19: జనవరి 5న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రికార్డుస్థాయిలో ఇండిపెండెంట్లు పోటీచేస్తున్నారు.

294 స్థానాలకు మొత్తం 3862 మంది నామినేషనులు వేశారు. వీరిలో 2048 నామినేషనులు ఉపసంహరించుకొన్నారు. పోతే 1719 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు. వీరిలో 800 మంది ఇండిపెండెంట్లు.

గత అసెంబ్లీ ఎన్నికలలో ఇండిపెండెంట్ల సంఖ్య 641 మాత్రమే.

ఈసారి ఇం. కాం.కు కంచుకోటగా భావించబడిన తెలంగాణా 10 జిల్లాలలో ప్రతిపక్షాలు ఎక్కువగా రంగంలో వున్నాయి. ఇం. కాం.పై తమదాడిని కేంద్రీకరించాయి.

తెలంగాణాలోని 167 సీట్లకు దాదాపు 12 ప్రతిపక్షాలు పోటీచేస్తున్నాయి.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో పోటీ కాంగ్రెస్ (ఐ), తెలుగుదేశం, ఐదుపార్టీల ఫ్రంటు, కాంగ్రెసు (జె). బి.జె.పి.ల మధ్య పరిమితమై వుంది. తెలంగాణాలో వీటికితోడు సంజయ్ విచార్‌మంచ్, ముస్లింలీగు, కాంగ్రెసు (జె). విప్లవ కమ్యూనిస్టు పార్టీ వర్గాలు రెండూ రంగంలో వున్నాయి.

ఇం. కాం. అన్నిసీట్లకూ పోటీ చేస్తోంది. తెలుగుదేశం 288 సీట్లకు, మరో 5 సీట్లకు పోటీ చేస్తోంది. విజయనగరంజిల్లా నాగూర్‌లో తెలుగుదేశం పోటీచేయడం లేదు.

చీలిక అనంతరం ఉభయకమ్యూనిస్టు పార్టీలు ఈసారి ఎన్నికలలో మొట్టమొదటిసారిగా ఎన్నికలపొత్తు పెట్టుకున్నాయి. సి.పి.ఐ. 48, సి.పి.ఎం. 26 సీట్లకు పోటీచేస్తున్నాయి. చెరొక ఇండిపెండెంటును బలపరుస్తున్నాయి.

మజ్లిస్, ముస్లింలీగ్ కూడా అవగాహన కుదుర్చుకున్నాయి. మొత్తం 20 సీట్లకు పోటీచేస్తున్నాయి.

బి.జె.పి. స్వంతంగా 80 సీట్లకు పోటీ చేస్తోంది.

ప్రధాని శ్రీమతి గాంధి ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ పార్లమెంటరీనియోజకవర్గాలలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రులు శ్రీయుతులు బాగారెడ్డి, మదన్‌మోహన్, జగన్నాథరావు పోటీ చేస్తున్నారు. వీరు బహుముఖ పోటీల నెదుర్కొంటున్నారు.

ఈసారి ఓటర్లలో పురుషుల కన్నా స్త్రీలే ఎక్కువగా వున్నారు.

ముఖాముఖి పోటీలో ముగ్గురు మంత్రులు

శాసనసభ ఎన్నికలలో ముఖాముఖి పోటీలలో జరుగుతున్న 22 నియోజకవర్గాలలో మూడింటి నుండి ప్రస్తుత మంత్రులు, మరో మూడింటి నుండి మాజీ మంత్రులు పోటీ చేస్తున్నారు.

పొన్నూరు నుంచి పోటీ చేస్తున్న దేవాదాయశాఖ మంత్రి శ్రీ జి. నాగేశ్వరరావు, ఉరవకొండ నుండి పోటీచేస్తున్న పురపాలక శాఖ మంత్రి శ్రీ ఆర్. వేమన్న, కొడుమూరు నుండి పోటీ చేస్తున్న పంచాయతీరాజ్ మంత్రి శ్రీ డి. మునిస్వామి ఈ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీకి చెందిన ఏకైక ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు.

అలాగే మాజీ మంత్రులు శ్రీ కె. అప్పదురై, శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ పి. రంగారెడ్డి కూడ ముఖాముఖీ పోటీలో వున్నారు.

ముక్కోణం పోటీలు జరుగుతున్న 35 నియోజక వర్గాలలో పోటీచేస్తున్న వారిలో రాష్ట్ర లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ లచ్చన్న, ఆర్థికమంత్రి శ్రీ కోన ప్రభాకరరావు వున్నారు.

ముక్కోణపు పోటీలు జరుగుతున్న 35 నియోజకవర్గాలలో ఇందిరాకాంగ్రెస్ తెలుగుదేశంకాక అయిదుగురు సి.పి.ఐ, ముగ్గురు లోక్‌దళ్, ఇద్దరు బి. జె. పి.; ఒక కాంగ్రెసు జె. ముగ్గురు జనతా, ఇద్దరు సి.పి.ఐ: 19 మంది. ఇండిపెండెంట్లు రంగంలో వున్నారు.

సమ్మె విరమించి పనిలో చేరండి: ఎన్. జి. వో. లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 19: ఆందోళన విరమించి పనిలో చేరవలసిందిగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఎన్.జి.వో.లకు ముఖ్యమంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆదివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్.జి.వో.లకు మధ్య సంబంధాలు సదా సహృదయంగానే వున్నాయని రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న ఈతరుణం సమ్మె జరుపడానికి సమయం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

వేతన పునర్నిర్ణాయక సంఘాన్ని నియమించాలని, బోనసు చెల్లించాలనే కోర్కెల సాధనకు ఎన్. జి. వో.లు ఈ నెల 15 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు.

ఇది యిలా వుండగా నేడు ఆదివారం ఐదవరోజు సమ్మె కొనసాగించిన జె. సి. ఎ. యు. కు చెందిన రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది జిల్లా, తాలూకా, సమితి స్థాయిలలో ఊరేగింపులు జరిపి సమ్మెను ఉధృతం చేస్తామని జె. సి. ఎ. యు. అధ్యక్షుడు శ్రీ బి. పూర్ణచంద్రరావు విలేఖరులకు చెప్పారు.

జె. సి. ఎ. యు. గుంటూరు జిల్లా విభాగం అధ్యక్షుని, కార్యదర్శిని, మరో 60 మంది ఉద్యోగులను అరెస్టు చేశారని ఆయన చెప్పారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన శిక్షణ తరగతులకు హాజరవుతున్న వారికి అడ్డుపడుతూ పికెటింగ్ జరిపినందుకు వారిపై ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోందన్నారు.

పోలీసుల ఈ చర్యను ఖండిస్తూ, అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని శ్రీ పూర్ణ చంద్రరావుకోరారు. ఇంతవరకు చర్చలకు ప్రభుత్వం ఎలాంటి చొరవ తీసుకోలేదన్నారు.

ఇది ఇలావుండగా తమ కోర్కెలలో మూడింటిని ఆమోదించినందుకు జంట నగరాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయివేట్ల కేంద్రసంఘం ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేసింది. ఈ సంఘం వారు సమ్మెలో చేరలేదు.

సెంట్రల్ లైబ్రరీలో 171 మంది ఉద్యోగులు సమ్మెలో చేరారు.

హౌసింగ్ బోర్డులో పనిచేసే ఎన్. జి. ఓ.లు ఈనెల 21 నుండి సమ్మెలో చేరుతారని శ్రీ మునుస్వామి చెప్పారు.

సోమవారం ఉదయం 11 గంటలకు గృహకల్పనుండి గన్‌ఫౌండ్రీలోని ఎన్.జి.ఓ.ల హోంకుజరిగే ఊరేగింపులో పాల్గొనాలని సమ్మెచేస్తున్న ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు.



తెలుగుదేశం, బి. జె. పి. కార్యకర్తల దౌర్జన్యకాండ: వెంకటస్వామి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19: వివిధ శాసనసభ నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్లుగా నామినేషన్లు దాఖలు చేసిన కాంగ్రెస్ (ఐ) వాదులు ఈ నెల 22 వ తేదీలోగా పోటీ నుండి విరమించుకుంటున్నట్లు లిఖిత పూర్వకంగా ప్రకటించనట్లయితే, వారిపై క్రమశిక్షణ చర్య గైకొనగలమని ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి ఆదివారం ఇక్కడ హెచ్చరించారు.

ఇండిపెండెంట్లుగా, నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్‌వారు కొంతమంది తమను కలుసుకోగా, పోటీ నుండి విరమించుకోవలసిందిగా తాను సలహా యిచ్చామన్ని, శ్రీ వెంకటస్వామి విలేఖరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

తెలుగుదేశం నాయకునితో, కొందరు కాంగ్రెస్ ప్రముఖులు రహస్య ఒప్పందం చేసుకొన్నట్లు ఒక పత్రిక (ఆంధ్రపత్రిక కాదు)లో వచ్చిన వార్తలు సత్యదూరమైనవని శ్రీ వెంకటస్వామి అభివర్ణించారు.

ఆదిలాబాద్‌జిల్లా చెన్నూరు శాసనసభ స్థానానికి ఇం. కాం. అభ్యర్థిగా శ్రీమతి కె. దేవికాదేవిని ఎలక్షన్ కమీషన్ ఆమోదించి, పార్టీ ఎన్నికల చిహ్నాన్ని కేటాయించిందని శ్రీ వెంకటస్వామి చెప్పారు. ఈ స్థానంలో శ్రీ కె. స్వల్లేశ్‌ను చివరిక్షణంలో కాంగ్రెసు (ఐ) అభ్యర్థిగా ఉపసంహరించుకొని శ్రీమతి దేవికాదేవికి ఆస్థానాన్ని కేటాయించడం. పి.సి.సి. (ఐ)నుండి వర్తమానం ఆ దేవికి ఉపసంహరణ గడువు ముగియడం వల్ల ఎలక్షన్ కమీషన్‌కు అప్పీలు చేయవలసి వచ్చింది. శ్రీమతి దేవికాదేవి మాజీమంత్రి, పార్లమెంటుసభ్యుడు శ్రీ కోదాటి రాజమల్లు సతీమణి.

చిత్తూరుజిల్లా నగరి పంచాయతీ సమితి అధ్యక్షునిపై తెలుగుదేశం కార్యకర్తలు దాడిచేయడం, నందిమంగళంలో హరిజనుని పూరింటిని తగులబెట్టడం విచారకరమని, మహబూబ్‌నగర్‌లో కొద్దిమంది ప్రధాని బహిరంగ సభను పాడుచేయడానికి యత్నించడం శోచనీయమని కాంగ్రెస్ (ఐ) పార్టీ శ్రీమతి గాంధీ ప్రాబల్యం సహించ గిట్టనివారు ఇటువంటి చర్యలకు పూనుకున్నారని శ్రీ వెంకటస్వామి విమర్శించారు.

నందిమంగళంలో తెలుగు దేశం అభిమానులు, హరిజనుని ఇంటిని తగులబెట్టడం, ఆ పార్టీ పెత్తందారీ భూస్వామ్యపార్టీ అని రుజువయిందని శ్రీ వెంకటస్వామి అన్నారు. తెలుగుదేశంపార్టీ బలహీన వర్గాల సంక్షేమానికి వ్యతిరేకమని, కాంగ్రెస్ (ఐ) పార్టీ మాత్రమే శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన తమ సంక్షేమానికి పాటుపడగలదని, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులవారు గ్రహించాలని పి.సి.సి. అధ్యక్షుడు వివరించారు.

బి. జె. పి. పార్టీ పెట్టుబడిదారుల, వ్యాపారుల పార్టీ అని, వారు ఆర్. ఎస్. ఎస్. వారు కలసి మహబూబ్‌నగర్‌లో శ్రీమతి గాంధి బహిరంగ సభలో అల్లరి చేయాలని చూశారని శ్రీ వెంకటస్వామి ఆరోపించారు.

ప్రతిపక్షాలు జరిపిన ఈ దాడులను, హింసాకాండను శ్రీ వెంకటస్వామి గర్హించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా చేయాలని, ప్రతిపక్షాలు ఈ చర్యలకు దిగుతున్నాయని ఆయన ఆరోపించారు.

నగరి, నందిమంగళం, మహబూబ్‌నగర్ సంఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపించవలసిందని నిందితులను అరెస్టు చేయాలని, శ్రీ వెంకటస్వామి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాలు సృష్టించే సంఘటనలవల్ల కాంగ్రెస్ (ఐ) పార్టీ భయపడరాదని, హరిజన, గిరిజన, దళిత జాతుల సంక్షేమ కృషిలో ముందుకు సాగుతుందని ఆయన స్పష్టంచేశారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీకి ప్రజల సంపూర్ణ మద్దతు వున్నందున ఎన్నికల్లో 250 స్థానాలు గెలుచుకోగలదన్న విశ్వాసం, ప్రజల స్థితిగతులు మెరుగుపరచడానికి రాష్ట్రాన్ని సుసంపన్నం చేయడానికి కృషి చేయగలదని శ్రీ వెంకటస్వామి స్పష్టం చేశారు.

త్రిపురలో ప్రాంతీయపార్టీతో అవగాహన: ప్రధాని సమర్థన

బెంగుళూరు, డిశంబరు 19: త్రిపురలో మార్క్సిస్టులు దౌర్జన్యాలకు తీవ్ర వాదానికి పూనుకుంటున్నారు. గనుక దౌర్జన్యాలను అరికట్టేందుకే అక్కడ ఇం.కాం. ప్రాంతీయ పార్టీ అయిన త్రిపుర ఉపజాతి సమితితో, సీట్ల సర్దుబాటు చేసుకుందని ప్రధాని శ్రీమతి గాంధి సమర్థించారు.

కేంద్రంతో సహకరించే ప్రభుత్వానికే వోటు వేయండని ప్రధాని శ్రీమతి గాంధి కర్నాటకలో రెండవరోజు ఎన్నికల సభలలో మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

12 సభలలో ఆమె ప్రసంగించారు. కేంద్రంతో ఘర్షణ వైఖరిని, రాజకీయ ఉద్దేశాలతో కూడిన సమస్యలపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగడాన్ని ఆమె గర్హించారు.

భారత్ శాంతిని కోరుకుంటున్నది. అయితే ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుంటామన్నారు.

దేశం "సూటికి నూరుశాతం స్వావలంబన"ను సాధించడానికి ఉత్సుకంగా ఉందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

దేశానికి అవసరమైన ఉత్పత్తులలో 90 శాతం ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయని, మిగతా పది శాతం యంత్రసామగ్రి మాత్రమే దిగుమతి చేసుకుంటున్నామని ఆమె అన్నారు.

తప్పుడు ప్రచారం, విమర్శలలో ప్రతిపక్షాలు అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తున్నాయని, దేశంకోసం త్యాగాలు చేసిన మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూలను కూడా విమర్శించకుండా విడిచిపెట్టడంలేదని ఆమె అన్నారు. ప్రతిపక్షాల విమర్శలు వేటిలోనూ నిజం లేదన్నారు.

అభివృద్ధిని మంత్రదండంతో క్షణాల మీద సాధించలేమని, అమెరికా లాంటి సంపన్నదేశంలో కూడా పేదరికాన్ని పూర్తిగా తొలగబెట్టడం సాధ్యం కావడం లేదని ప్రధాని అన్నారు. మనకున్న పరిమిత వనరులతో దారిద్ర్య రేఖకు అట్టడుగున ఉన్న లక్షలాది ప్రజానీకాన్ని పైకితీసుకురావడానికి ప్రభుత్వం చేయగలిగిందంతా చేస్తోందని ఆమె చెప్పారు.

ప్రపంచ ఆర్థిక పరిస్థితి "క్లిష్టంగా" తయారైనప్పటికీ అధికంగా వెనుకబడిన వర్గాల సముద్ధరణకు సర్వవిధాలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

దేశ సమైక్యత, సమగ్రతలను దెబ్బతీసేందుకు యత్నిస్తున్న బహిరంతర శత్రువులను గురించి హెచ్చరికతో ఉండమని ప్రజలను ఆమె హెచ్చరించారు. విచ్ఛిన్నకర ధోరణులు, మతోన్మాద శక్తులు కూడా తలెత్తుతున్నాయని ఆమె అన్నారు.

దేశంలో తీవ్రవాద పక్షాలను ఆమె తీవ్రంగా విమర్శించారు. బి. జె. పి., మార్క్సిస్టుల వంటి ఏ పక్షాలకు కాంగ్రెస్ నుంచి చీలిపోయిన వారే ఇం. కాం. ఓట్లను చీల్చి తోడ్పడుతున్నారన్నారు. మార్క్సిస్టులకు ప్రజాస్వామ్య సిద్ధాంతాలు నచ్చవని అన్నారు.

200 సీట్లకుపైగా ఇం. కాం. గెలుస్తుంది: కేసరి భరోసా

విశాఖపట్నం, డిశంబరు 19: అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) 200 సీట్లకుపైగా గెలుచుకో గలదని పార్టీ అధిష్ఠాన వర్గం తరఫున పరిశీలకుడుగా వచ్చిన కేంద్ర మంత్రి శ్రీ సీతారామ్ కేసరి అన్నారు.

తాను రాష్ట్రంలోని పలు ప్రాంతాలు సందర్శించామన్ని, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వం పట్ల ప్రజలలో అకుంఠ విశ్వాసం ద్యోతకమవుతుందని విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు. రాష్ట్రంలో "ఇందిరా ప్రభంజనం" చాలా బలంగా వీస్తోందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఎక్కడా తమకు "తెలుగు దేశంగాలి" కనిపించలేదని, కాంగ్రెస్ (ఐ) లాంటి అఖిల భారత పార్టీకి తెలుగుదేశం పోటీగా తాము పరిగణించడం లేదని ఒక ప్రశ్నకు శ్రీ కేసరి బదులు చెప్పారు.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థుల ఎంపికను గురించి ప్రస్తావింగా, హరిజనులు మహిళలు ఇతర బలహీన వర్గాలకు తగు ప్రాతినిధ్యం కల్పించిందని, పార్టీ అభ్యర్థులలో 75 శాతం మంది కొత్తవారేనని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, డిశంబర్ 19: ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కర్నాటకలో 120 స్థానాలకు ఆంధ్రప్రదేశ్‌లో 85 స్థానాలకు, త్రిపురలో ఆరుస్థానాలకు పోటీచేస్తున్నది.

మతతత్వం ఇం. కాం. లో ఉన్నంతగా మరే పార్టీలోనూ లేదు: జేత్‌మలానీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 19: దేశంలో కాంగ్రెస్ (ఐ) పార్టీయే పెద్దమత తత్వవ్యవస్థ అని భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ రాంజెత్ మలానీ ఆరోపించారు.

ప్రధాని శ్రీమతి గాంధి ఇటీవల బి.జె.పి. ఆర్. ఎస్. ఎస్. లపై చేసిన విమర్శలకు శ్రీ మలాని సమాధానమిస్తూ మతకల్లోలాలను కాంగ్రెస్ (ఐ) ప్రారంభించింది. ఎన్నికల సమయంలో ఇతర పార్టీలపై అభాండాలు వేసేందుకు ప్రచార సాధనంగా ఈ సంఘటనలను ఉపయోగించుకొంటోందని ఆయన అన్నారు.

ఇతర పార్టీలకన్నా కాంగ్రెస్ (ఐ) లోనే మతతత్వవాదులు హెచ్చుగా ఉన్నారని శ్రీ మలాని ఆదివారం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

బరోడాలో ప్రస్తుతం జరుగుతున్న మత కల్లోలాలు కాంగ్రెస్ (ఐ) లోని హిందూ, ముస్లింలకు చెందిన వారు అక్రమ వ్యాపారుల మధ్య జరిగే సంఘర్షణ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.

దేశ సమైక్యతలో ప్రధానంగా ఎదుర్కొంటున్నది అస్సాం సమస్య అనేకించిన్న సమస్యను శ్రీమతి గాంధీ మత సమస్యగా తయారుచేశారని ఆయన ఆరోపించారు.

అదేవిధంగా జమ్మూ, కాశ్మీర్ రీసెటిల్‌మెంటు బిల్లు ఈబిల్లు ప్రకారం ఒక ముస్లిం పాకిస్తాన్ పౌరసత్వాన్ని ఆమోదించి వచ్చిన వ్యక్తి కాశ్మీరులో స్థిరపడవచ్చుగాని, అదే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక హిందువు కాశ్మీర్‌లో స్థిరపడే అవకాశంలేదని ఆయన వివరించారు.

ఈ బిల్లును శ్రీమతిగాంధిచే నియమింపబడిన గవర్నర్ శ్రీ బి.కె. నెహ్రూ ఆమోదం తెలపారని, ఈబిల్లును సుప్రీంకోర్టుకు పంపడంలో ఒక కుట్ర ఉన్నదని ఆయన అన్నారు. ఓట్లుపోతాయనే భయంతో కాంగ్రెస్ (ఐ) ఈబిల్లును స్పష్టంగా ఖండించడంలేదని ఆయన తెలిపారు.

ఇలాంటి చర్యలకు పాల్పడే శ్రీ ఫరూక్ అబ్దుల్లా, శ్రీమతి గాంధి బి. జె. పి., ఆర్. ఎస్. ఎస్. లను వ్యతిరేకించడంలో ఆశ్చర్యం లేదన్నారు.

అలీఘర్ విశ్వ విద్యాలయ బిల్లు, అత్యవసర పరిస్థితి కాలంలో ఆమె కుమారుడు చేసిన చర్యలు దేశంలోని ముస్లింలకు కనువిప్పు కలిగించగలవని ఆయన అన్నారు.

జనతాపార్టీని విచ్ఛిన్నం చేసేందుకు శ్రీమతి గాంధి తన ఓట్లద్వారా లంచం చూపి శ్రీ చరణ్‌సింగ్‌ను తనవైపు త్రిప్పుకొన్నారని ఆయన ఆరోపించారు. లంచం ఇవ్వజూపడం, పుచ్చుకోవడం రెండూ నేరాలేనని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మొదటిసారిగా విమానం దారి మళ్ళించబడిందని, దారి మళ్ళించబడిన సంఘటనలు శాసనసభ్యులు రావడం దేశంలో ఇదే ప్రథమమని ఆయన చెప్పారు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సన్నిహిత సంబంధం లాభాదేదీలు, ఈ రెండింటి మధ్య సమానమైన మనుషులు ఉండాలని తమ పార్టీ విశ్వసిస్తోందని శ్రీ మలాని చెప్పారు. అంతేగాక బలహీనమైన కేంద్రం పటిష్టం ఆయన రాష్ట్రాల విధానాన్ని తమ పార్టీ విశ్వసించదన్నారు. అయితే ప్రస్తుత ఫెడరల్ వ్యవస్థలో ప్రాంతీయ పార్టీల ఉద్భవం హర్షించదగినదే గాక, అవశ్యకమని శ్రీ మలాని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శ్రీ ఎన్. టి. రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించడాన్ని ఆయన సమర్థించారు.

శ్రీ రాజీవ్‌గాంధి దేశానికి ఆశాజ్యోతి అనే నినాదాలుగల వాల్‌పోస్టర్లను చూశామని, ఇది ఆశ్చర్యకరమే గాక అవమానకరమని ఆయన అన్నారు. పెద్ద పెద్ద రాజకీయవంతులు, విద్యావంతులుగల ఈ దేశంలో ఒక పైలట్ దేశానికి ఆశాజ్యోతి అవుతాడనుకోవడం సిగ్గు చేటని ఆయన అన్నారు.

ఇలాంటి వాటిని గమనించిన రాష్ట్ర ప్రజలు తల్లీకొడుకులకు తగిన గుణపాఠం చెప్పగలరన్న ఆశాభావాన్ని శ్రీ మలాని వ్యక్తం చేశారు.

ప్రస్తుతానికి శ్రీమతి మేనకాగాంధికి, బి.జె.పి. పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఒక ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు. ఒక మహిళను మరో మహిళ అవమానపరచబడిందనే విషయంపై శ్రీమతి మేనకాపట్ల తమకు సానుభూతి ఉందని, న్యాయవాదిగా ఆమెకు వీలైన సహాయం చెయ్యగలనని ఆయన అన్నారు. దేశరాజకీయాలను మెరుగుపరచేందుకు శ్రీమతి మేనకా కృషిచేసే పక్షంలో దాను హర్షించగలమని ఆయన అన్నారు.

తుంగతుర్తిలో అక్కాతమ్ముళ్ళ పోటీ: మార్క్సిస్టుల ఓట్లు చీలిపోయే ప్రమాదం

నల్గొండ, డిసెంబరు 19: తుంగతుర్తి నియోజకవర్గంలో అక్కా తమ్ముళ్ల మధ్య పోటీ ఏర్పడింది. పార్టీ అభ్యర్థి, ప్రస్తుత శాసన సభ్యురాలు శ్రీమతి మల్లు స్వరాజ్యంకు పోటీగా తెలుగుదేశం అభ్యర్థిగా ఆమె సోదరుడు శ్రీ భీమ్‌రెడ్డి కుశలపరెడ్డి నిలబడ్డారు.

గత రెండు దశాబ్దాలుగా శ్రీ కుశలవ రెడ్డి తాలూకా మార్క్సిస్టు పార్టీ కార్యదర్శిగా, పార్టీ నాయకుడిగా తుంగతుర్తి ప్రజలకు సుపరిచితులు. కొన్ని నెలల క్రితం ఇతన్ని మార్క్సిస్టు పార్టీ నుండి రాష్ట్ర సి పి ఎం కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య బహిష్కరించారు. దీనితో శ్రీ కుశలపరెడ్డి తెలుగుదేశంలో చేరారు. మార్క్సిస్టుపార్టీ ఓట్లు శ్రీ రెడ్డి చీల్చడం ఖాయమని భావిస్తున్నారు. మార్క్సిస్టు పార్టీ ఓట్లు చీలకుండా చేయడానికై శ్రీమతి మల్లు స్వరాజ్యం, జిల్లా సి పి ఎం కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ భీంరెడ్డి నర్సింహారెడ్డి ఈ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

సి పి ఎం (ఎం.ఎల్) అభ్యర్థి శ్రీ దుబ్బాక సంజీవరెడ్డి రంగంలో ఉన్నా వీరికి చెప్పుకోతగినంత బలం లేదు. ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్న దుగ్గ్యాల భూపాలరావు, ఎమలక్ష్మి, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ దశరథ రామారావు జకీయంగా అనామకులు. ఇందిరా కాంగ్రెస్ టిక్కెట్టుకూడా రాజకీయంగా పలుకుబడిలేని శ్రీ కె. విజయ సేనారెడ్డికి రావడంతో ఎ ర పా డు సర్పంచ్ శ్రీ జెన్నారెడ్డి, శ్యాంసుదర్ రెడ్డి కాంగ్రెసు (ఐ) టిక్కెట్టు దొరకనందువల్ల అసంతృప్తి చెంది ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. మొత్తానికి ఇక్కడ సి పి ఎం, తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ), తిరుగుబాటు కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులకు మధ్యనే పోటీ ఉండగలదు. (హి. స.)

తోకచుక్కలు దుశ్శకునాలా?

1986 మార్చిలో హాలీస్ తోకచుక్క మనకు కనబడుతుంది, గగనంలో కనబడే ఈ శతాబ్దపు అద్భుతమైన దృశ్యంగా దీనిని భావించవచ్చును. ఈ తోకచుక్క కోసం ఖగోళశాస్త్రజ్ఞులు ఖగోళ భౌతికశాస్త్రజ్ఞులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ తోకచుక్క వచ్చినప్పుడు కొన్ని నష్టాలుకూడా కలుగుతాయేమోనని వారు భయపడుతున్నారు.

76 సంవత్సరాల తర్వాత హాలీస్ తోకచుక్క మళ్ళీ భూమిని సమీపిస్తున్నది. ఆ తోకచుక్క స్వరూపాన్నిగురించి, భూమ్యాకాశాల పుట్టుపూర్వోత్తరాలగురించి మరింత పరిశోధన జరపడానికి ఇది అపూర్వమైన అవకాశాన్ని కలుగజేస్తుంది.

అయితే 1910 లో మాదిరిగా ఈ తోకచుక్క తన వెంబడి వినాశనాన్ని కూడా తీసుకురాగలదని భయపడుతున్నారు, హాలీస్ తోకచుక్క ఇది వరలో కనబడినది 1910 లోనే.

ఆ ఏడాది తోకచుక్క నుండి విడిపోయిన కొంతభాగం సైబీరియాలోని టున్‌స్కా ప్రాంతంపైపడటంతో అక్కడ విస్తారంగా ఉన్న దట్టమైన అడవులు నామరూపాలు లేకుండా పోయాయి.

ఎక్కడో ఉన్న సైబీరియా మాటెందుకు మన దేశంలోనే బొంబాయిలో వంద లాది మంది ప్లేగు వ్యాధిలో మరణించారు. తోకచుక్క కనబడటానికి, ఇలాంటి ఉపద్రవాలకు సంబంధం ఏదీలేదని ఖగోళ భౌతికశాస్త్రజ్ఞులు ఇంతవరకు చెబుతూవచ్చారు.

అయితే తోకచుక్క కనబడిన సమయంలోనే కాకతాళీయంగా ఇటువంటి ఉపద్రవాలు సంభవించడంతో మానవులు తోకచుక్కకు, ఉపద్రవాలకు ముడిపెట్టేవారని ఖగోళ భౌతిక శాస్త్రజ్ఞులు వాదించినప్పటికీ విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ఇటీవలి సిద్ధాంతాలు కొన్ని 1910 లో తలెత్తిన ప్లేగు కాకతాళీయం కాకపోవచ్చునని సూచిస్తున్నాయి.

బొంబాయిలోని నెహ్రూ ప్లానెటేరియం డైరెక్టరు, ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రజ్ఞుడు డాక్టర్ వి. ఎస్. వెంకటవరదన్ తోకచుక్కలనుగురించి వివరిస్తూ కొందరుశాస్త్రజ్ఞులిప్పుడు తోకచుక్క తోకలో వైరస్‌లు గడ్డకట్టుకుని ఉన్న స్థితిలో ఉంటాయని భావిస్తున్నారని చెప్పారు.

తోకచుక్కలకు భూమి వాతావరణం వేడి తగిలినప్పుడు ఈ వైరసులు మామూలుగా పనిచేయడం మొదలుపెడతాయని ఈ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

దీనికితోడు తోకచుక్కలలో ఎంతో విద్యుత్ నిగూఢంగా ఉంటుందని, భూమి వాతావరణంలోని వేడి తగిలి తోకచుక్క వేడెక్కగానే అది ప్రేలిపోవడంకూడా జరగవచ్చునని డాక్టర్ వెంకటవరదన్ తెల్పారు.

ప్రాచీన కాలంలో తోకచుక్క కనబడినప్పుడల్లా ఇటువంటి ఉపద్రవాలు సంభవించడంతో తోకచుక్క కష్టాలను తెచ్చిపెడుతుందని ప్రజలు నమ్మేవారిని ఆయన అన్నారు.

యూరోపియన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా సమష్టిగా ఒక పరిశోధనా ప్రాజెక్టును చేపట్టాయి. ఈ ప్రాజెక్టు క్రింద హాలీ తోకచుక్క భూమికి హాని కలుగకుండా దూసుకుపోయేప్పుడు దాని తోకగుండా ఒక ఉపగ్రహాన్ని పంపుతారు. భారత్ కూడా అనేక ప్రయోగాలు జరపనున్నది.

★ యువతుల్లో పొగతాగే అలవాటు వ్యాప్తి

యువ్వనంలో వున్నవారు, ముఖ్యముగా యువతులలో అధికంగా పొగతాగే దురభ్యాసం ఉండడం దుష్పరిణామానికి బలవరం కలిగిస్తుంది. పొగతాగేవారి హాని కలిగించేవారుగా లేక ఆకర్షణీయమైనవారుగా చూసే ప్రకటనలు దీనికి కారణమని కొందరు ఆంక్షిస్తూ కార్యకర్తలు నిందిస్తున్నారు.

20 సంవత్సరాలలోపు వయసు గల యువతీయువకులలో సిగరెట్లు కాల్చడం పెరుగుతున్నదని బ్రిటన్ దేశంలో యిపుడు సిగరెట్ కాల్చే యువకుల కన్నా యువతులు ఎక్కువ మంది ఉంటున్నారని, పరిస్థితి యిలా తయారు కావడం యిదే తొలిసారని సమితి తెలియజేసింది.

★ కార్లను గుర్తించే కంప్యూటర్

జపానులో కార్ల ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ ప్రమాదాలు రాత్రిపూట ఎక్కువగా జరుగుతుండటంతో ప్రమాదానికి కారణమైన కార్లు కూడా ఆపకుండా వెళ్ళిపోతున్నారు. ప్రమాదం చేసి, పారిపోయే కార్లను గుర్తించేందుకు జపానులో ఒక కంప్యూటరును తయారు చేశారు. ప్రమాదం సంభవించినపుడు కారు నుండి రాలిపడ రంగును బట్టి ఈ కంప్యూటరు అయిదు నిమిషాల్లో కారు మోడల్, తయారు సంవత్సరాన్ని చెప్పగలదు. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రత్యక్ష సాక్షులు కూడా ఎవరూ ఉండరు. అందుకని ఈ కంప్యూటరు అవసరమైంది. (గ్లోబల్)

ఆంధ్రను కాంగ్రెస్(ఐ)కి కంచుకోటగానే ఉండనివ్వండి: ఓటర్లకు రాజీవ్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబర్ 19

ప్రజలు ఏయే పార్టీ విధానాలు, కార్యక్రమాలు తెలుసునో అటువంటి కాంగ్రెస్ (ఐ) పార్టీకే ఓటు చేయాలని, స్వతంత్రులకు ఓటు చేయడం వల్ల ప్రయోజనం వుండదని నగర ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజీవ్ గాంధీ ఉద్బోధించారు.

శ్రీ రాజీవ్ ఆదివారం ఉదయం ఇక్కడకు 52 కిలోమీటర్ల దూరంలో గల భువనగిరి నియోజకవర్గంలోని చౌటుప్పల్‌లో జరిగిన కాంగ్రెస్ (ఐ) ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను మహాత్మా గాంధీ పండిత జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించారని అన్నారు. ఆ విధానాల మూలంగానే భారత్ ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఖ్యాతి వచ్చింది. శ్రీ రాజీవ్ అన్నారు.

సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ పి. గోవర్ధనరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు పాల్గొన్నారు.

శ్రీ రాజీవ్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రజల నోరు మూయించడానికి ఈ దేశంలో ప్రజాస్వామ్య నిష్ట ప్రభుత్వం లేదని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లోనైతం భారత్ ఎవరి పక్షం చేరకుండా, నిబంధ విధానాన్ని అనుసరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

దేశ పురోగమనానికి ప్రశాంత వాతావరణం అవసరమని, కాంగ్రెసు పార్టీ వల్లమాత్రమే అటువంటి వాతావరణం ఏర్పడగలదని ఆయన అన్నారు. కాంగ్రెసుపార్టీకి అన్నివర్గాల ప్రజల మద్దతు వుందని, ఇతర పార్టీలకు అలా లేదని శ్రీ రాజీవ్ చెప్పారు.

దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, ఇంకా సాధించవలసింది చాలా వుందని శ్రీ రాజీవ్ అన్నారు. దేశంలో సమస్యలు ఎప్పుడూ అంతంకావని భవిష్యత్తులో ఇంకా సమస్యలను ఎదుర్కోవలసి వుంటుందని, భారాన్ని అందరూ పంచుకుంటే సమస్యలు తగ్గుతాయని శ్రీ రాజీవ్ అన్నారు.

మతం, ప్రాంతం, భాష ప్రాతిపదికపై ఏర్పడిన శక్తులవల్ల ఎటువంటి ప్రయోజనం చేకూరదని శ్రీ రాజీవ్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యం వచ్చినప్పటికి కాంగ్రెస్‌కు కంచుకోటగా వుందని, వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ (ఐ)ను బలపరచాలని ఆయన కోరారు. భువనగిరి నియోజకవర్గం ఇం. కాం. అభ్యర్థి శ్రీ కె. నరసింహారెడ్డిని శ్రీ రాజీవ్ సభకు పరిచయం చేశారు. శ్రీ రాజీవ్ చౌటుప్పల్‌నుండి నర్కేటపల్లి వెళ్లారు.

శ్రీ రాజీవ్ ఆదివారం ఉదయం ఇక్కడనుండి టావులేని జీపుతో నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పర్యటనకు బయలుదేరారు. ఆయన వెంట పోలీసు బందోబస్తు ఏమీలేదు. మరో జీపులోను, రెండు కార్లలోను, యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు మంత్రి వి. హనుమంతరావు నాయకత్వాన, శ్రీ రాజీవ్‌ను అనుసరించారు.

శ్రీ రాజీవ్ తొలుత మలక్‌పేట నియోజకవర్గంలోని ఎల్. బి. నగర్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు. వామపక్షాలు, మితవాద పక్షాలు సిద్ధాంతాలను విడిచిపెట్టి, ఎన్నికల్లో పొత్తు కుదుర్చుకోవడాన్ని శ్రీ రాజీవ్ విమర్శించారు. జనతా దుష్పరిపాలనవల్ల దేశానికి చెడ్డపేరు వచ్చిందని ఆయన అన్నారు.

సభకు రంగారెడ్డి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. మలక్‌పేట నియోజకవర్గం ఇం. కాం. అభ్యర్థి, మాజీమంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డిని బలపరచవలసిందిగా శ్రీ రాజీవ్ సభలో విజ్ఞప్తిచేశారు.

ఒక్కపలి హనుమకొండ, వరంగల్ నియోజకవర్గాల నుంచి పోటీచేస్తున్న శ్రీ టి. హయగ్రీవాచారిని, శ్రీ ఆకేర్ల బుచ్చయ్యను గెలిపించవలసిందిగావిజ్ఞప్తి చేశారు.

హనుమకొండ నియోజకవర్గంలోని హసన్‌పర్తి గ్రామంలో కూడా శ్రీరాజీవ్ గాంధీ ప్రసంగించారు.

ఆ సభలో ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి కూడా మాట్లాడారు. సత్వర అభివృద్ధికోసం ఇందిరా కాంగ్రెసుకు ఓటు వేయాలని ఆయన కోరారు.

ఘనపూర్‌లో మరో బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపిందని, త్యాగాలు చేసిందని, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల నాయకత్వంలో ఈ పార్టీయే దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిందని ఆయన అన్నారు. గత 35 ఏళ్ళుగా దేశం ఇంత ప్రగతి సాధించిందంటే కేంద్రంలోను, రాష్ట్రాల్లోనూ అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యపరంగా కాంగ్రెస్‌ను దేశంలో మరో ఇతర రాజకీయపక్షమూ ప్రత్యామ్నాయం కాజాలదన్నారు.

ఇతర రాజకీయ పక్షాలన్నీ దేశాన్ని బలహీన పరచడానికే ప్రయత్నిస్తున్నాయని శ్రీ రాజీవ్ గాంధీ ఆరోపించారు.

రాజీవ్ గో బాక్

ఈ రాష్ట్రంలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీని శ్రీ రాజీవ్ గాంధీ విమర్శించారు. ఈ పార్టీ ప్రాంతీయ తత్వాన్ని రేకెత్తిస్తోందని, ఇటువంటి పార్టీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన అన్నారు.

శ్రీ రాజీవ్ గాంధీ ఈ మాట అనగానే సభలోని కొందరు తెలుగుదేశం జిందాబాద్, రాజీవ్ గాంధీ గో బాక్ (వెనక్కిపో) వగైరా నినాదాలు చేశారు.

ఘనపూర్ రిజర్వుడు నియోజక వర్గం నుంచి శ్రీ గోకా రామస్వామిని ఎన్నుకోవలసిందిగా ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజీవ్ గాంధీ జనగాం, నవాబ్‌పేటలలో కూడా బహిరంగ సభల్లో ప్రసంగిస్తూ, జనగాం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న శ్రీ కె. వరదారెడ్డిని ఎన్నుకోవలసిందిగా ప్రజలను కోరారు.

వరంగల్ లో స్టేడియం: రాజీవ్ హామీ

వరంగల్, డిశంబరు 19: వరంగల్ పట్టణంలో స్టేడియం నిర్మాణం జరుగుతుందని పార్లమెంట్ సభ్యుడు ప్రధాని కుమారుడు శ్రీ రాజీవ్ గాంధీ మరోసారి హామీ ఇచ్చారు.

హనుమకొండలో నిన్న ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ఆయన సుస్థిరతను, ప్రగతిని, సర్వతో ముఖాభివృద్ధిని చేకూర్చగల ప్రజాస్వామ్య వ్యవస్థ ఇందిరా కాంగ్రెస్ మాత్రమేనని ఆయన అన్నారు.

జనతా పార్టీ హయాంలో అభివృద్ధి వెనుకబడిపోయిందని, దేశ ప్రతిష్ట దిగజారిందని చెప్పి, 1980 లో శ్రీమతి గాంధీ అధికారంలోకి వచ్చాక పోయిన ప్రతిష్ఠ తిరిగి రావడమే గాక, మళ్ళీ దేశం అభ్యుదయ పథంలో ప్రయాణం ఆరంభించిందని ఆయన అన్నారు. ఇందిరా కాంగ్రెస్‌కే ఓటు వేయవలసిందిగా ప్రజలను కోరారు. శ్రీ రాజీవ్ చౌటుప్పల్ వెడుతుండగా మార్గమధ్యంలో పలువురు యువకులు రాస్తాలో నిలబడి కరచాలనం చేశారు. నల్గొండజిల్లా సరిహద్దు చేరేసరికి పోలీసు బందోబస్తు, ఎస్కార్టు శకటం వచ్చాయి. వారిని తమవెంట రావలదని శ్రీ రాజీవ్ కోరారు.

భాషా అల్పసంఖ్యాకుల సమస్యలపై అంతర్జాతీయ తెలుగుసంస్థ సర్వే

పూనే, డిశంబరు 19: వివిధ రాష్ట్రాలలోని తెలుగు భాషా అల్ప సంఖ్యాకుల కష్టనిష్టురాలు, సమస్యల గురించి అంతర్జాతీయ తెలుగు సంస్థ సర్వే ప్రారంభించింది. వాటిని సంబంధిత అధికారులకు నివేదించేందుకు గాను ఈ పని తలపెట్టింది. ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ వేదాంతం రామచంద్రరావు ఈ సంగతి నిన్న ఇక్కడ తెలియచేశారు.

వచ్చే మార్చిలో భారతీయ భాషావేత్తల అఖిల భారత సమావేశం ఏర్పాటు చేసి అన్ని భారతీయ భాషలలో వాడటానికి వీలుగా కొన్ని పదాలను రూపొందించే ఆలోచన ఉందని, దేశమంతా వాడటానికి తగ్గ భాష రూపొందించడానికి ఇదే సరైన పద్ధతని ఆయన అన్నారు.

హర్యానాలో మాత్రం తెలుగుకు మూడవభాష హోదా లభించిందని, మిగతారాష్ట్రాలన్నీ ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు తెలుగుభాషా అల్పసంఖ్యాకులకు ఎలాంటి సౌకర్యం కల్పించడానికి సుముఖత చూపనందుకు ఆయన విచారం వ్యక్తంచేశారు.

దేశంలోని 450 బ్రాంచీలతోసహా ప్రపంచంలో అంతర్జాతీయ తెలుగు సంస్థకు 530 బ్రాంచీలున్నాయని శ్రీ రామచంద్రరావు చెప్పారు.

ఉత్తర అమెరికాలోని తెలుగువారి నాలుగవ సమావేశం మే 28, 29 తేదీలలో వాషింగ్టన్‌లో జరుగుతుందన్నారు.

మహారాష్ట్రలో తెలుగుభాష నేర్పేందుకు తరగతులు నిర్వహించడానికి తమ సంస్థ అంగీకరించిందన్నారు. ఆయన యిక్కడ "నన్నయ జయంతి" ఉత్సవంలో పాల్గొన్నారు. ఇక్కడి ఆంధ్రా అసోసియేషన్, అంతర్జాతీయ తెలుగు సంస్థ సమష్టి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. పండిత పరీక్షిత్ శర్మ రచించిన "అమరవాణి" అనే తెలుగుకావ్యాన్ని యీ సందర్భంగా ఆవిష్కరించారు.

రాష్ట్రీయ కెమికల్స్ ఫెర్టిలైజర్స్ సంస్థకు 21.26 కోట్లు లాభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, డిశంబర్ 19:

రాష్ట్రీయ కెమికల్స్, ఫెర్టిలైజర్స్ సంస్థ 1981-82 సంవత్సరానికి రు 21.26 కోట్లు లాభాన్ని ఆర్జించింది.

ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దులీప్‌సింగ్ సంస్థ తరపున రు 5.23 కోట్ల డివిడెంట్లు చెక్కును ఈనెల 1 వ తేదీన కేంద్ర రసాయనాల మంత్రి శ్రీ వసంత సాఠేకు అందజేశారు.

శ్రీ దులీప్‌సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ 1981-82 లో రు.246 కోట్ల 32 లక్షల వ్యాపారం చేసిన సంస్థ ఇదివర కెన్నడూ లేని రికార్డు స్థాయిలో నైట్రోజన్, ఫాస్ఫేట్, పొటాష్‌వంటి ఎరువులను ఉత్పత్తి చేసిందని చెప్పారు.

బొంబాయి సమీపంలో థాల్ వద్ద రు 917 కోట్ల వ్యయంతో సంస్థనిర్మిస్తున్న బ్రహ్మాండమైన ఎరువుల కర్మాగారం పని చురుకుగా కొనసాగుతోందని 84-85 వరకు దీని పని పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

గ్రామీణాభివృద్ధి కోసం సంస్థ గ్రామాలను దత్తత చేసుకొన్నదని, ఆంధ్రప్రదేశ్ లోని ఆదిలాబాదు, విజయనగరం జిల్లాలలోని 15 జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయని ఆయన తెలిపారు.

రైతుల ప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ్‌లో రేడియో, టి. వి. లలో క్విజ్ కార్యక్రమాలు ప్రవేశపెట్టాలని సంస్థ సంకల్పించిందన్నారు. రైతులకు ఈ ప్రసార సాధనాల ద్వారా వ్యవసాయానికి సంబంధించిన పలు ఉపనాస కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్ణీతమైనరోజున క్విజ్ కార్యక్రమంలో పాల్గొనాలని వారిని కోరతామని, గెలుపొందిన వారికి "సుఫల" ఎరువుల బస్తా బహూకరింపబడుతుందని శ్రీ దులీప్‌సింగ్ తెలిపారు.

పత్రికా ప్రతినిధుల సమావేశానికి థాల్ ప్రాజెక్టు డెప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎన్. జైన్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ డి. పి. శ్రీవాత్సవ, రీజనల్ మేనేజర్ శ్రీ ఎం.ఎ. మొహియుద్దీన్ కూడా హాజరైనారు.

26 నుండి మళ్ళీ వాజ్ పేయ్ పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబరు 19:

భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి ఎన్నికల ప్రచారం నిమిత్తం ఈ నెల 26 నుండి 28 వరకు రాష్ట్రంలో రెండవసారి పర్యటిస్తారు.

శ్రీ వాజ్‌పేయి 26 తేదీ ఉదయం హైదరాబాదు వచ్చి తర్వాత విశాఖపట్నం నక్కపల్లి, అనకాపల్లి, చీపురుపల్లిలలో బహిరంగసభలలో ప్రసంగిస్తారు. ఆ మరునాడు హరిశ్చంద్రపురం సభలో పాల్గొని హైదరాబాదువచ్చి యిక్కడి నుండి మహబూబ్‌నగర్, వనపర్తిలలో బహిరంగసభలలో మాట్లాడతారు. 28వ తేదీన కర్నూలుజిల్లాలోని ఆత్మకూరులోను అతర్వాత అనంతపురం వెళ్ళి అక్కడినుండి బెంగుళూరు వెడతారు.

తిరిగి శ్రీ వాజ్‌పేయి జనవరి 1వ తేదీన వచ్చి నగరంలోని 13 నియోజక వర్గాలలో జరిగే సభల్లో పాల్గొంటారు.

ఫాక్టరీలు, దుకాణాలకు సెలవు దినాలు

హైదరాబాదు, డిసెంబరు 19: లేబర్ డిప్యూటీ కమీషనర్ (రంగారెడ్డి జిల్లా మండలం) 1983 సంవత్సరానికి ఫాక్టరీలు, దుకాణాలకు జాతీయ పండుగ సెలవులు ప్రకటించారు.

జాతీయ సెలవు దినాలు: జనవరి 26 రిపబ్లిక్ డే, మే 1. మేడే, అగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం, అక్టోబరు 2 గాంధి జయంతి.

పండుగ సెలవులు: జనవరి 14. సంక్రాంతి, ఏప్రిల్ 14. ఉగాది, జులై 12 రంజాన్. అక్టోబరు 17—దసరా మరునాటి రోజు.

ఇద్దరు కౌన్సిలర్లు తెలుగు దేశంకు రాజీనామా

కామారెడ్డి, డిశంబరు 19: మున్సిపల్ కౌన్సిలరు శ్రీ ఆర్. గంగాధర్, శ్రీ బి. ఎల్. గంగారామ్ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెసు (ఐ)లో చేరారని పి. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ (జె) విచ్ఛిన్నానికి కాంగ్రెస్ (ఐ) కుట్ర

హైదరాబాదు, డిసెంబరు 19: పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నందుకు పిసిసి (జె) ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కె. దీనదయాళ్‌ను పార్టీనుండి తొలగించినట్లు పిసిసి (జె) అధ్యక్షుడు శ్రీ యం. ఆర్. ఎ. అన్సారీ ఒక ప్రకటనలో తెలిపారు.

తమ పార్టీని విచ్ఛిన్నంచేసి, తమ అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ (ఐ) పార్టీ శ్రీ దీనదయాళ్‌ను తన ఏజెంటుగా కాంగ్రెస్ (జె) లో ప్రవేశపెట్టిందని శ్రీ అన్సారీ ఆరోపించారు.

కొవ్వూరు, వెంకటగిరినుంచి పోటీ చేస్తున్న తన సోదరుడు, కాంగ్రెస్(ఐ) కార్యకర్త శ్రీ కోదండరామ్‌కు కాంగ్రెస్ (జె) పార్టీ గుర్తింపు ఇచ్చేందుకు శ్రీ దీనదయాళ్ అధికార పత్రాలను కాజేశారనికూడా శ్రీ అన్సారీ ఆరోపించారు. శ్రీ కోదండరామ్, ముషీరాబాద్‌లో పోటీచేస్తున్న శ్రీ దీనదయాళ్ తమ అభ్యర్థులు కాబోరని ఆయన ప్రకటించారు.

ఆఫ్రికాలో కళాశాల ఏర్పాటు: ఆగాఖాన్ ఆలోచన

దార్ ఎస్ సలాం, డిశంబరు 19: వర్ధమాన దేశాలలో గ్రామీణాభివృద్ధికి అవసరమైన సిబ్బందిని తయారు చేసేందుకు ఆఫ్రికాలో విశ్వ విద్యాలయ కళాశాల ఒక దానిని ప్రారంభించాలని ఆగాఖాన్ ఆలోచిస్తున్నాడు.

కరాచీలోని ఆగాకాన్ విశ్వ విద్యాలయానికి దానిని అనుబంధిస్తారు. టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరి గౌరవార్థం ఇచ్చిన విందులో ఆయన ఈ విషయం వెల్లడించారు. అయితే దానిని ఎక్కడ నెలకొల్పేదీ చెప్పలేదు.

చర్చలకు పిలిచి మాట్లాడకుండానే పొమ్మన్నారు: ఉద్యోగుల ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబర్ 19

ఉద్యోగుల కోర్కెల విషయమై నరైన అవగాహన లేకుండా పటుత్వ ఉద్యోగులు సమ్మె చేస్తున్న ఉద్యోగుల నాయకులను చర్చలకు పిలవడం వట్ల ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం నిరసన వ్యక్తం చేసింది.

ప్రభుత్వ కార్యదర్శి (పొలిటికల్) శ్రీ కె. సురోయా శనివారం నాడు సచివాలయ ఉద్యోగుల సంఘం, టి. ఎన్. జి. ఓ. ల సంఘం (సచివాలయశాఖ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైపిస్టులు, స్టెనో గ్రాఫర్ల సంఘం (సచివాలయశాఖ) నాయకులను చర్చలకు ఆహ్వానించగా వెళ్లినట్లు రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ బి. జగదీశ్వరరావు కార్యదర్శి శ్రీ శిఖరం పాండురంగరావు తెలిపారు.

1982 ఆగస్టులో సచివాలయ ఉద్యోగులు సమ్మె జరిపినప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆగస్టు 13వ తేదీన ఆమోదించిన కోర్కెలను ఉత్తర్వులు జారీచేయవలసిందిగా ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఆ విధంగా హామీ ఇచ్చే అధికారం తమకు లేదని ప్రధాన కార్యదర్శిని కలిసివస్తామని శ్రీ సురోయా చెప్పి గంటతర్వాతవచ్చి, ప్రధాన కార్యదర్శి ఇతర పనులతో తీరిక లేకుండా ఉన్నారని, ఉద్యోగుల సంఘాల నాయకులను తర్వాత కలవాలని ఆలోచిస్తున్నారని చెప్పినట్లు పై నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తమ కోర్కెల విషయమై ప్రభుత్వ విధానాన్నిగూర్చి ఉద్యోగుల నాయకులు శ్రీ సురోయాను అడగ్గా, పైకన్నా పై స్థాయిలో ఉన్నాయి సోమవారం పరిశీలిస్తామని తెలిపినట్లు పై నాయకులు చెప్పారు.

ఉద్యోగుల కోర్కెల విషయమై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ దీనినిబట్టి రుజువవుతోందని వారు అన్నారు. పై కారణాలవల్ల సమ్మెను కొనసాగించడం తప్ప వేరుమార్గం లేదన్నివారు చెప్పారు.

సచివాలయంలో తెలంగాణా ఎన్. జి. ఓ.ల సమ్మెలో పాల్గొనలేదని తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘ అధ్యక్షుడు శ్రీ స్వామినాధన్ చేసిన ప్రకటన నిరాధారమైనదేగాక పెడత్రోవ పట్టించేదిగా ఉందని వారు విమర్శించారు. శ్రీ స్వామినాధన్ ఎన్. జి. వో. నాయకుడుగా వ్యవహరిస్తున్నారా లేక ప్రభుత్వ ఏజెంటుగా పనిచేస్తున్నారా అని వారు అడిగారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

వరదాబాబు — డ్రీంలాండ్
ఈనాడు — సంధ్య-35, అలంకార్, శ్రీదేవి, సత్యం 70, శోభన, తిరుమల 70, రాధిక, కోణార్క్ 70, జ్యోతి, మీరా, వెంకటేశ్వర (పటాన్‌చెరు)
శ్రీకృష్ణ పాండవీయం — తారకరామ
గోరింటాకు — చిత్రాణి
ఈ చరిత్ర ఏసిరాతో — రామ్‌దియేటర్
బిల్లా రంగా — కమల్
అడవి రాముడు — మీరా డీలక్స్
ఇల్లంతా సందడి — విజయలక్ష్మి
ప్రళయ రుద్రుడు — వెంకటేశ 70, రాజేశ్వర్
వల్లెటూరి సింహం — దిల్‌షాద్, ప్యారడైజ్
కలవారి సంసారం — దేవి 70.
మంచుపల్లకి — కాంతి
సవాల్ — దీపక్
కదిలివచ్చిన కనకదుర్గ — సాగర్.
తరంగిణి — సంగం
ఇల్లాలి కోరికలు — సంధ్య 70
పట్నం వచ్చిన పతివ్రతలు — సుధా,
దేవత — బసంత్
బొబ్బిలిపులి — సుదర్శన్ 35.
డ్రైవర్ రాముడు — జగత్
మేఘసందేశం — అప్సర
గరుడరేఖ — నోబుల్
నాదేశం — నర్తకి
దేశోద్ధారకులు — రాజ్యలక్ష్మి
ఎదురులేని మనిషి — శ్రీ లక్ష్మిటాకీస్
దాన వీర శూర కర్ణ — అంజలి

హిందీ:

ది బర్నింగ్ ట్రైన్ — శీషమహల్.
లపర్వా — మినర్వా,
ప్రేమరోగ్ — ప్రకాష్
పార్టనర్ — రామకృష్ణ 35.
దుష్మన్ — విక్రాంతి, మంజు, అంబ70, రాజాడీలక్స్, సూరజ్
ఇమాన్‌ధరమ్ — వెంకటరమణ 70
దిల్‌తేరాదీవానా — మినీపాలెస్
లోఫర్ — అశోక్
జుగ్ను — పరమేశ్వరి35, అల్కా
గీతామేరానామ్ — నవరంగ్
ఖోఫేసిక్కే — శ్రీరమణ 70
కసౌటి — మనోహర్
క్రాంతి — సుదర్శన్ 70
ఓ కౌన్ థీ — లత
కీమత్ — సమా
అర్మాన్ — కల్పన
జీవన్‌ధార — సత్య35
చరస్ — జియాటాకీస్
రాంబలరాం — బాలాజీచిత్రమందిర్
జాని ఐ లవ్‌యు — షర్‌హీన్ 70
ఏతో కమాల్ హోగయా — జమ్రుద్, ప్రశాంత్-35
ముకద్దర్ కా సికందర్ — సప్న
శక్తి — ప్రభాత్-35
నిరా — సంతోష్ 70
నమక్ హలాల్ — మహేశ్వరి
మేరా నామ్ జోకర్ — స్కైలైన్
ది గ్రేట్ గాంబ్లర్ — యశోధర
దాదా చాటిజా — రీగల్

ఇంగ్లీషు:

ఫిస్ట్ఆఫ్‌ఫరీ — అమరావతి70
టింటోరేరా — విమల్ 70
మాడ్‌మాక్స్ — నటరాజ్ 70
దిసెంట్‌చాంబర్‌ఆఫ్‌షావోలిన్ — రామకృష్ణ
ఎయిర్ క్రూ — లిబర్టి
క్రియేచర్స్‌దివరల్డుఫర్‌గెట్ — ప్లాజా
ఎంటర్‌దిడ్రాగన్ — ప్రతాప్
డెత్‌వాచ్ — శ్రీనివాస 35.
67 డేస్ — స్టెర్లింగ్ 35.
"మోనికో" — టివోలి
జాస్ 2 — కిషోర్
ది లవ్ స్టాచ్యూ — లైట్‌హవుస్
గోయింగ్ స్టేడీ — సంగీత్ 70
సూపర్ స్నూపర్ — రాయల్
వర్ యువర్ బిస్ ఓస్ట్ — ప్రభాత్70
కుంగ్ ఫు ఆఫ్ 7 స్టెప్స్ — ఆశా

మలయాళం:

అవళీ బేడీ — డ్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

కలవారి సంసారం — లత.
పెళ్లీడు పిల్లలు — మనోహర్
ఆరాధన — వెంకటేశ 70.
మల్లీశ్వరి — శ్రీనివాస-35.
యువతరం కదిలింది — సంధ్య 35, రాజేశ్వర్
కన్నవారి కలలు — వెంకటరమణ 70
మిస్సమ్మ — అమరావతి
ఇంటింటి కథ — శ్రీ లక్ష్మి టాకీస్
దక్షయజ్ఞం — రాజ్యలక్ష్మి
గోరింటాకు — సుదర్శన్ 70
పట్నంవచ్చిన పతివ్రతలు — అంజలి (12-45)
వయసు పిలిచింది — బసంత్
ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య — ప్రకాష్
మొండిఘటం — సుభాష్
వరకట్నం — బాలాజీ చిత్ర మందిర్
ఎదురీత — విక్రాంతి
మంచు పల్లకి — పారడైజ్
గరుడరేఖ — సుధ 35
అనంతరాగాలు — దీపక్
హంతకులకు సవాల్ — కాంతి
రాముడు భీముడు — సంగం
ఓ ఆడది ఓ మగాడు — నటరాజ్
కదలి వచ్చిన కనకదుర్గ — దేవి 70, రాజేశ్వర్
కొత్తనీరు — సుదర్శన్ 35
వసంత కోకిల — సంధ్య 70
గూఢచారి 116 — లిబర్టి

హిందీ:

రత్నదీప్ — సప్న
మదినే-కి-గతియాన్ — రాజాడీలక్స్
రాజాజానీ — జమ్రుద్
అప్‌తో అయిసీనాతే — దిల్‌షాద్
కోషిష్ — ప్రభాత్-35.
జబ్‌ప్యార్‌కిసీసే హోతాహై — ప్రభాత్ 70
హమారి బహు అల్కా — సంగీత్ 70
మేరే జీవన్ సాథీ — షర్‌హీన్ 70
ఆంధీ — మహేశ్వరి 70
చోర్ హోతో బసా — అశోక్
తీస్రీ మంజిల్ — ఆనంద్, సీరాడీలక్స్
సురక్షా — సంతోష్
బజార్ — మహీన్
స్టార్ — రాయల్
నికా — సమ

ఇంగ్లీషు:

ది మాగ్నిఫిసన్ట్ సెవెన్ — ప్రభాత్ 70 (1—45)
ఏన్ అన్‌మారీడ్ ఉమన్ — సంగీత్70 (1-45)

మలయాళం

కామకన్య — కిషోర్
సరిత — డ్రీంలాండ్

ఎసండా హాకీ ఫైనల్స్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

మెల్‌బోర్న్, డిసెంబరు 19: ఇక్కడ జరుగుతున్న ఎసండా హాకీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో భారతజట్టు ఆస్ట్రేలియా చేతిలో 1-6 స్కోరుతో చిత్తుగా పరాజయం పొందింది.

ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు అపజయం ఎరుగని భారతజట్టుపై ఫైనల్స్‌లో ఓటమి చవిచూచింది.

ప్రథమార్థంలో స్కోరు 4-0. పోటీ రసవత్తరంగా సాగుతుందని ఆశించిన ప్రేక్షకులకు నిరాశ మిగిలింది. పోటీ ఏకపక్షంగా సాగింది.

ఆట ప్రారంభమైనప్పటినుండి ఆస్ట్రేలియా క్రీడాకారులు విజృంభించి అడి భారత గోలుపైపై దాడులు జరిపారు. భారత రక్షణ వలయంలోని క్రీడాకారులు ఇవాళ పేలవంగా ఆడటమే భారత జట్టు ఓటమికి కారణమని చెప్పాలి.

భారత జట్టుకు రెండు చక్కటి అవకాశాలు వచ్చాయి. కాని భారత క్రీడాకారులు పెనాల్టి స్ట్రోక్‌లను గోలు చేయలేకపోయారు.

ఆస్ట్రేలియా సెంటర్ ఫార్వర్డ్ ఆటగాడు టెరి వాల్ష్ 'హాట్రిక్' సాధించాడు. ఆయన పోటీలో మొత్తం నాలుగు గోలులు చేశాడు. ఫుల్ బాక్ డేవిడ్ మరో రెండు గోలులు సాధించాడు.

భారత జట్టు సాధించిన ఒకే ఒక గోలును కాప్టన్ జాఫర్ ఇక్బాల్ చేశాడు.

'అకాలీ డిమాండ్లు అంగీకరిస్తేనే చర్చలు'

అమృత్‌సర్, డిశంబరు 19: అకాలీదళ్ డిమాండ్లన్నీ అంగీకరిస్తేనే కేంద్రప్రభుత్వంతో చర్చలు తిరిగి ప్రారంభిస్తామని శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షుడు శ్రీ తోహ్రా ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

సిక్కుల మతపరమైన డిమాండ్లను అంగీకరిస్తే కేంద్రంతో తిరిగి చర్చలు జరపడానికి తాను సుముఖుడనని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఈ విషయంలో అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీ హర్‌చంద్‌సింగు లోంగోవాల్‌తో తనకు ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని ఆయన చెప్పారు.

బొంబాయిలో మారిషస్ ప్రధాని

బొంబాయి, డిసెంబరు 19: మారిషస్ ప్రధాని శ్రీ అనిరుద్ జగన్నాథ్ ఢిల్లీకి వెడుతూ ఇక్కడ కొద్దిసేపు సహారా విమానాశ్రయంలో గడిపారు. ఆయనవెంట మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీ వినోద్ బాబా, శాసన సభ్యుడు శ్రీ దాంతేదు పీపున్ ఉన్నారు.

విమానాశ్రయంలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకోల్ అధికారి శ్రీ పి.పి. మహాస్, ఇతర అధికారులు, మారిషస్ కాన్సల్ జనరలు ఉపకాన్సల్ జనరలు వారికి స్వాగతం పలికారు. రెండు రోజుల తరువాత శ్రీ జగన్నాథ్ బృందం మాస్కోకు బయలుదేరి వెడతారు.

బలహీన వర్గాల అభివృద్ధికి రోటరీ క్లబ్ స్కీములు

విశాఖపట్నం, డిశంబరు 19: బలహీన వర్గాల అభ్యున్నతికి 4 పెద్ద కమ్యూనిటీ సర్వీసులు ఈ ఏడాది చేపట్టడం జరిగిందని రోటరీ జిల్లా గవర్నరు శ్రీ కె. వి. గోపాలరావు తెలియజేశారు.

ప్రపంచంలో విద్యార్థి విద్యా వేతనాల కింద రోటరీ ఫౌండేషన్ రు 17 కోట్లు కేటాయించింది. విశాఖలోని 315 వ రోటరీ క్లబు ఇద్దరు విద్యార్థులకు ఈ వేతనాలను ఇస్తుంది.

నగరంలోని శివాజీపాలెంలో మంచి నీటి కొరత తీర్చడానికి రు 35 వేల ఖర్చుతో నమ్మయి పథకానికి ప్రారంభోత్సవం జరిగింది. విశాఖ మున్సిపాలిటీ రు 14 వేలు ఇచ్చింది.

అక్కినేని కళానికేతన్ బి.జె.పి. అభ్యర్థికి మద్దతు

హైదరాబాదు డిశంబరు 19: ఇక్కడ హిమాయత్ నగర్‌లోని అక్కినేని కళానికేతన్ కార్యదర్శి శ్రీ టి. బాలరాజ్, 100 మంది సభ్యులు హిమాయత్‌నగర్ నియోజక వర్గంలో బి.జె.పి. అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ వి. దామోదర్ కుమార్‌కి మద్దతు ప్రకటించారు.

లారీ ఒరిగి ఇద్దరి దుర్మృతి

హైదరాబాద్, డిశంబర్ 19: మహబూబ్‌నగర్ గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో జోరుగా పోతున్న లారీ ఒక పక్కకు వాలి పడిపోగా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో 11 మందికి గాయాలు తీవ్రంగా తగిలాయి.

సభలు—సమావేశాలు

సా॥ 6-30 గం॥కు త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో సురభి నాటక కళా సంఘం వారిచే "సతీ అనసూయ" నాటకం ప్రదర్శించబడుతుంది. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. మాధవరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

ఎ న్ని క లు

ఎన్నికల తేదీ: 5.1.1983

ఎన్నికలగుర్తు: ఉదయించు సూర్యుడు

నియోజకవర్గం: విజయవాడ తూర్పువడమర

అభ్యర్థి పేరు— గుడివాడ రాధాకృష్ణ.

వాణిజ్య పారిశ్రామికవర్గాలకు ఆర్థికమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 19: పన్ను వసూళ్ళ నిలుపుదలకు కోర్టుల చుట్టూ తిరిగే వ్యాపారస్తులను, వారి శ్రామికవేత్తలను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ గట్టిగా హెచ్చరించారు. ఈ పరిస్థితి కొనసాగితే తాము కూడా దృఢమయిన వైఖరి పాటించవలసి వస్తుందని, వాణిజ్య పారిశ్రామిక వర్గాలు ఏ సూచన చేసినా సానుభూతి చూపే అవకాశం వుండదని చెప్పారు. కోర్టు దావాలలో చాలా పెద్ద మొత్తాలు చిక్కుబడి పోయి వుండడాన్ని ఆయన ప్రస్తావించారు.

కస్టమ్సు—కేంద్ర ఎక్సయిజు సలహా మండలి 25వ సమావేశం ప్రారంభిస్తూ, రాయితీలకోసే వాణిజ్యవర్గాలు న్యాయమయినవిధి ధనలను పాటించాలని కోరారు. కోర్టు దావాల మూలంగా రు. 530 కోట్లు వసూలు కాకుండా ఆగిపోయిందని తెలిపారు. బడ్జెట్ అంచనాలు, వస్తువసూళ్ల మధ్య తేడా రాను రాను విస్తృతమవుతోందని, వాణిజ్యవర్గాలు నిబంధనలను గౌరవిస్తే తాము కూడా ఉదారంగానే వ్యవహరించగలమని సూచించారు. అవతలి వారు తమ ఇష్టం వచ్చినట్లు ఆడుతూ వుంటే ఇవతలివారు చూస్తూ పూరుకో వడం కొనసాగరాదని వివరించారు.

పరిస్థితి నెదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకునేంతవరకు వ్యవహారం వెళ్ళకుండా చూడవలసిందిగా వాణిజ్య వర్గాలను కోరారు. పారిశ్రామిక వేత్తలు తమ బృందులను ప్రభుత్వం గమనించాలని కోరుకుంటే ప్రభుత్వంకూడా సమస్యలను అర్థం చేసుకోవలసిందిగా వారిని కోరుతుందన్నారు. కేవలం నిబంధనలకు అర్థం చెప్పడంకోసమే అన్ని దావాలు దాఖలయాయంటే తాము అంగీకరించజాలమన్నారు. ఎగుమతులు దిగుమతుల మధ్య తేడా కూడా పెరిగిపోతోందని, వసూళ్లు ఉంచిన ఫలితంగా జరగడంలేదని, కొన్ని రంగాలలో ఉత్పాదనశక్తి వినియోగం పూర్తి మేరకు జరగడంలేదని, మన ఆర్థికవ్యవస్థలో ఇన్ని లోపాలున్నాయని అన్నారు.

మేనకగాంధి ఎన్నికల ప్రచార పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 19

అఖిల భారత సంజయ్ విచార్ మంచ్ అధ్యక్షురాలు శ్రీమతి మేనకా గాంధి రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి 24 వరకు పర్యటించాలని రాష్ట్ర యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీ రవీందర్ ముదిరాజ్ తెలియజేశారు. ఆమె తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకి మద్దతు ఇస్తూ ప్రసంగిస్తారు.

ఆమె 19వ రాత్రి 11:00 హైదరాబాదు వచ్చి 20వ ఉదయం విశాఖపట్నం, 21 తూర్పు గోదావరి, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, 22 గుడివాడ, మచిలీపట్నం, తెనాలి, వేమూరు, 23 చీరాల, ఒంగోలు, గుంటూరు, 24వ వతే పల్లి మంగళగిరి, గన్నవరం, హైదరాబాదు తిరిగి రాక.

స్వామినాథన్ ప్రకటనపై విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 19

ఆంధ్రప్రదేశ్ పురావస్తు మ్యూజియం శాఖల సిబ్బంది అందరూ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘంలో ఆంధ్ర, తెలంగాణా సిబ్బంది అందరూ సభ్యులుగా వున్నారని, సమ్మెలో ఎక్కువమంది పాల్గొనడం లేదంటూ తెలంగాణా ఎన్జీవోసంఘం అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేసిన ప్రకటనలు నిరాధారమని ఆయన తెలిపారు.

ఇదేవిధంగా శ్రీ స్వామినాథన్ ప్రకటనన్నిండిస్తూ మరో 14మందినాయకులు కూడా ప్రకటన చేశారు. ఇదిప్రాంతీయ సమస్యంతో సంబంధంలేని సమ్మె అని, సంయుక్తమండలి 39 కోర్కెలు సమంజసమైనవనే నమ్మకం తమకు కుదిరిందని వీరు తెలిపారు.

ఏ. పి. వి. డి. వో. ల సంఘం, ఏ. పి. పి. ఆర్. మినిస్టీరియల్ సిబ్బంది సంఘం, గ్రామపంచాయతి ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం, ఏ. పి. పి. ఆర్. నాల్గవతరగతి సిబ్బంది సంఘం, గ్రామ పంచాయతి సిబ్బందిసంఘం, కంటింజెంటు సిబ్బందిసంఘం, వైద్యసిబ్బంది సంఘం, ఎయిడెడ్ పాఠశాలల బోధనేతర సిబ్బందిసంఘం, డ్రైవర్లసంఘం, వ్యవసాయ సహాధినేత్లసంఘం, వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందిసంఘం, డిప్లొమా ఇంజనీర్లసంఘం, ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బందిసంఘం, డ్రైవర్లు కంటింజెన్సీ సిబ్బంది కేంద్ర సంఘం నాయకులు ఒక ప్రకటన చేస్తూ, శ్రీ స్వామినాథన్ ప్రకటనచూసి మోసపోక సమ్మెలో పాల్గొనవలసిందిగా సిబ్బందిని కోరారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఇటీవలి వరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పనిచేసిన శ్రీ ఎస్. ఎస్. శిసోడియా భారత ఆహారసంస్థ అధ్యక్షునిగా నియమింపబడ్డారు.

అసెంబ్లీ ఎన్నికలు

ఓటర్లకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ విధాన సభకు 1983 జనవరి 5 వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి.

- ఓటు హక్కు చాలా విలువైనది. ఓటు హక్కు గల ప్రతి పౌరుడు యీ హక్కును వినియోగించుకోవాలి.
- బేలట్ పేపరులో అభ్యర్థి పేరుకు, గుర్తుకు ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో స్పష్టముగా ముద్ర వేయాలి.
- పోలింగ్ కేంద్రం మీ ఇంటి నుంచి నడిచి వెళ్ళేంత దగ్గరలోనే వుంది. అభ్యర్థులు గాని, వారి ఏజెంట్లు గాని ఏర్పాటు చేసే రవాణా సౌకర్యాల్ని వినియోగించుకోకండి.
- పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాలు తయారు చేయబడ్డాయి. దీనివల్ల మీ పోలింగ్ కేంద్రాన్ని తేలికగా మీరు గుర్తించడానికి వీలవుతుంది.
- ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి కేటాయించబడిన ఓటర్ల సంఖ్య 750 నుంచి 1000 వరకు వున్నందువల్ల ఓటు వేయడానికి క్యూలో ఎక్కువసేపు మీరు నిల్చోవలసిన పని లేదు.

ఎన్నికల ప్రధానాధికారి,
ఆంధ్రప్రదేశ్.

సమాచార, పౌర సంబంధ శాఖ – ఆంధ్రప్రదేశ్

DIPR No. 2382/Advt/C2/82

దేశాన్ని సరైనమార్గంలో పెట్టాలనే తప్ప పదవులపట్ల ఇం.కాం.కు వ్యామోహంలేదు

షాద్‌నగర్, డిసెంబర్ 19

భారత్ విదేశీ దురాక్రమణల నుండి ఆత్మరక్షణ చేసుకోడానికి అవసరమైన బలమైన పునాదిని కాంగ్రెస్ (ఐ) వేసిందని ప్రధాని, కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ తెల్పారు. ఇటీవల ఇక్కడ ఒక బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు.

అధికారం, పదవులు కనుచూపు మేరలో లేని సమయంలో, సేవ, త్యాగం అవసరమై ఉన్న సమయంలో కాంగ్రెస్ ఉద్భవించిందని, ఇప్పటికైనా దేశం సరైన మార్గంలో నడవాలనే తప్ప వ్యక్తుల అధికారాలు, పదవుల గురించి పార్టీ పట్టించుకోదని ఆమె స్పష్టం చేశారు.

ప్రజలు పార్టీలు, వాటి విధానాలు, కార్యక్రమాలను గమనించి ఓటు చేయాలే కాని అభ్యర్థులను చూసి ఓటు చేయరాదని ఆమె విజ్ఞప్తి చేశారు. ఒక ప్రత్యేక పార్టీకి ఓటు వేసినందువల్ల ఎటువంటి ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారో పూర్తిగా అవగాహన చేసుకుని ఓటు చేయాలన్నారు.

తన తండ్రిగారు స్వర్గీయ నెహ్రూ ఇదివరలో ఒకసారి షాద్‌నగర్‌కు వచ్చారని, తాను కూడా ఎప్పుడైనా ఇక్కడికి వచ్చానేమో గుర్తులేదని ఆమె తెల్పారు. (శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ 1958 లో ఇక్కడ పంచాయతీరాజ్ పథకానికి ప్రారంభోత్సవం జరిపారు.)

అయినప్పటికీ 1980 లో ఈ రాష్ట్రం నుండి తాను లోక్‌సభకు ఎన్నికయినప్పటి నుండి ఆంధ్రతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నానని చెప్పారు.

వివిధ అభివృద్ధి కార్యక్రమాలద్వారా కాంగ్రెసు దేశ స్వరూపాన్ని బాగామార్చి వేయగలిగిందని, కాని ఇంకా చేయవలసింది ఎంతో ఉన్నదని, తమ పార్టీని తిరిగి గెలిపిస్తే మరింత అభివృద్ధిని సాధించడం తథ్యమని అన్నారు.

స్వప్రయోజనాలను సాధించుకోవడానికి ఏ ఆందోళనకైనా మద్దతు నిస్తున్న కొన్ని ప్రతిపక్షాల వైఖరిని ఆమె దుయ్యబట్టారు.

కేంద్ర–రాష్ట్రాల సహకారం ఆవశ్యకతను గురించి ఆమె నొక్కి చెప్పారు. అటువంటి సహకారం లేకపోతేసంక్షేమ కార్యక్రమాలకు అవరోధం ఏర్పడుతుందని, వాటివల్ల వచ్చే ప్రయోజనాలు ప్రజలకు అందకుండా పోతాయని, అందుకే కాంగెసు(ఐ)కి ఓటు వేయమని అడగడానికి తాను వచ్చానని ఆమె వివరించారు.

"చేతి గుర్తుకే మీ ఓటు" అని ఆమె అనగానే సభికులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ దారిద్ర్య నిర్మూలనకు మనమంతా సమైక్యంగా కృషి చేయాల్సి వున్నదన్నారు.

ప్రధాని మహబూబ్ నగర్ నుండి ఇక్కడకు రాగానే కాంగెసు(ఐ) అభ్యర్థి డాక్టర్‌శంకర్‌రావుఆమెకుస్వాగతంపలికారు



మహారాష్ట్ర పరిస్థితి: మూపనార్‌కు భోసలే వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భోసలే కొత్త తాజా రాజకీయ పరిస్థితిని టెలిఫోన్‌లో కాంగ్రెసు (ఇం) ప్రధాన కార్యదర్శి శ్రీ మూపనార్‌కు వివరించారు. పార్టీలో ఇటీవలి పరిణామాలను తెలియజేశారు.

క్రమశిక్షణా రాహిత్యం గురించి అధిష్ఠానవర్గం కఠినమయిన హెచ్చరిక చేసినా ప్రత్యర్థివర్గంతమ ధిక్కారం సాగిస్తూనే వున్నది. అ. భా. కాం. సంఘం వైఖరి ఏమిటో విశదం కాలేదు.

టీవీలో ఈరోజు

...గం. కు కొత్త చిగుళ్ళు, ఇండియన్ న్యూస్ రివ్యూ, కల్తీ ఎరువుల వాడకం నిరోధం, సుజాత బాలకృష్ణన్ నృత్య ప్రదర్శన, హిందీ కార్యక్రమం.

తెలుగుదేశం అభ్యర్థులలో సగం పైగా గ్రాడ్యుయేట్లు

హైదరాబాద్, డిసెంబర్ 19: జనవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేస్తున్న "తెలుగుదేశం" అభ్యర్థులలో సగానికి పైగా గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు ఉన్నారని పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

తెలుగుదేశం అభ్యర్థుల వివరాలు: పోస్టుగ్రాడ్యుయేట్లు 28 గ్రాడ్యుయేట్లు 125, ఇంటర్ 33, ఎస్.ఎస్.ఎల్.సి. 60, ఎస్.ఎస్.ఎల్.సి. లోపు 2,6 హిందీ పండితులు 2, తెలుగుపండితులు 1, న్యాయవాద డిప్లొమా 1. ఇంజనీరింగ్ డిప్లొమా 1. గ్రాడ్యుయేట్లు పోస్టుగ్రాడ్యుయేట్లలో 20 మంది డాక్టర్లు, 47 మంది లాయర్లు, 8 మంది ఇంజనీర్లు ఉన్నారు. ఒక డి. ఫిల్., ఒక యం. ఫిల్. ఉన్నారు.

అత్యధిక సంఖ్యాక గ్రాడ్యుయేట్లు తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలో ఉన్నారు. వీరిసంఖ్య చెరి 11, అత్యధిక సంఖ్యాక పోస్టు గ్రాడ్యుయేట్లు కలిపితే అత్యధిక సంఖ్యాకులు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నారు. వీరి మొత్తం సంఖ్య 13.

అత్యధిక సంఖ్యాక డాక్టర్లు గుంటూరుజిల్లాలోఉన్నారు. వీరిసంఖ్య5. అత్యధిక సంఖ్యాక లాయర్లు మహబూబ్‌నగర్‌జిల్లాలో ఉన్నారు. వీరి సంఖ్య 6.

అభ్యర్థులలో సగానికి పైగా వ్యవసాయదారులు ఉన్నారు.

తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీ చేస్తున్న 40 మంది హరిజనులలో సగం మందికి పైగా విద్యాధికులు. గ్రాడ్యుయేట్లు 13 మంది, పోస్టుగ్రాడ్యుయేట్లు 9 మంది. వీరిలో నలుగురు డాక్టర్లు, ఏడుగురు లాయర్లు ఉన్నారు.

తెలుగుదేశం అభ్యర్థులలో యువశక్తికి అధిక ప్రాధాన్యత లభించింది. అందరికంటె పెద్ద వాడు డాక్టర్ చెన్నకేశవుల రంగారావు (71) ఏలూరు, అందరికంటె చిన్నవాడు శ్రీచింతకాయల అయ్యన్నపాత్రుడు (25) నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా.

నేడే ప్రారంభం

ఆథరైజుడు రిటైల్ డీలరు:

శ్రీ వెంకటేశ్వర క్లాత్ సెంటర్

మెయిన్ రోడ్,

ఇచ్ఛాపురం.

[జిల్లా; శ్రీకాకుళం]–532 312

Pamper yourself with a superior all-occasion Suiting in elegant designs and textures. Now Graviera offers a wide range of Stripes, Checks and Self designs in subtle shades and tones.

WEAR GRAVIERA—WEAR CONFIDENCE.

GRAVIERA® SUITING GR

BHIWANI TEXTILE MILLS
BHIWANI (HARYANA)

NPS

★ హోల్‌సేల్ డీలరు: ఆంధ్ర టెక్స్‌టైల్స్, 3-4-253, గంజ్ బజారు, మహంకాళిగుడి వెనుక, సికింద్రాబాదు.
★ ఏజెంటు: క్లైవ్ ఏజన్సీస్, 7-2-765, పాట్ మార్కెట్, సికింద్రాబాదు.

యు.ఎల్.ఐ.పి.లో చేరడానికి తగినవి-మూడు కారణాలు.



యు.ఎల్.ఐ.పి. (యూనిట్ లింక్డ్ ఇన్సురెన్సు ప్లాన్) మీ కుటుంబ క్షేమం పెరగడానికి సహకరిస్తూ ఎక్కువ సదుపాయాలు అందిస్తుంది,

పన్నుల రాయితీలు: యు.ఎల్.ఐ.పి. లో మదుపుపెడితే ఆ మొత్తంమీద పన్నుల మినహాయింపు లభిస్తుంది

జీవిత భీమా: వైద్యపరీక్ష అవసరం లేకుండా కట్టిన మొత్తానికి జీవిత భీమా లభిస్తుంది.

ప్రమాదవు భీమా: ఉచిత ప్రమాదవు భీమా సౌకర్యం 15.000 రూ. వరకు అందరికీ లభిస్తుంది.

అంతేకాదు, పెట్టుబడిపై అధిక లాభాలు అందుతాయి చూడండి.

కాలం	వార్షిక వాయిదా	మొత్తం మదుపు	ముగింపు కాలానికి చెల్లించు విలువ
10 సం॥	రూ. 1,200	రూ. 12,000	రూ. 18,500
15 సం॥	రూ. 800	రూ. 12,000	రూ. 23,000

ఇంకా వివరాలు కావలిస్తే—మా ముఖ్య ప్రతినిధులను, ఏజెంట్లను లేదా మా దగ్గరలో వున్న బరోడా బ్యాంకు శాఖలోనూ సంప్రదించండి.

చిరునామా:

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

(ఏ పబ్లిక్ సెక్టర్ ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్).

ప్రాంతీయ కార్యాలయం
46, సెకండ్‌లైను బీచి, మద్రాసు 600 001
ఫోను: 27433

ఆంధ్రప్రదేశ్ కార్యాలయం
27-11-613 మేరీ వీధి, గవర్నరు పేట,
విజయవాడ 520 002 ఫోను: 63964

ఆంధ్రప్రదేశ్‌లో మా ముఖ్య ప్రతినిధులు: ● శ్రీ కే.వి. తిలక్, లియో సర్వీసెస్, అంజుమన్ బిల్డింగ్స్, లాలాపేట పోలీసుస్టేషను దగ్గర, గుంటూరు-522 003 ఫోను: 23439 ● శ్రీ పి.యస్. రావు, 32, ఫస్ట్ ఫ్లోరు, రెడ్డి హాస్టల్ షాపింగ్ కాంప్లెక్స్, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాదు-500 002 ● శ్రీ ఎర్రమల్లె సోమసుందరరావు, నేతాజీ ప్రెస్, మెయిన్ రోడ్, తుని-534 211 ఫోను: రెసి - 106 ● శ్రీ సి. నారాయణస్వామి, 15-5-4, కైలేశ్వరసేన్ రోడ్, కృష్ణానగర్, మహారాణిపేట, విశాఖపట్టణం-530 002

మీ నిల్వ నిధులను యూనిట్ యూనిట్‌గా పెరగనివ్వండి.

Sista's-UTI-74/82 TE

25% బోనస్ ఇస్తారు!

ఒక రికరీ పొట్లం ఉచితం!

రికరీ నాలుగు ఖాళీ పొట్లాలనుతెచ్చి ఒక కొత్త పొట్లాన్ని పూర్తి ఉచితంగా పొందండి!

50 గ్రా. మరియు 200 గ్రా. రీఫిల్ పొట్లాల మీద ఈ బోనస్‌యిస్తారు.

త్వరపడండి! మీకు దగ్గరలో ఉన్న డీలర్‌ని కలవండి! ముగింపు తేదీ: ఫిబ్రవరి 15, 1983

SAA/FSL/R-265/TEL

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు 1938 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. మార్గశిర శు. పంచమి : సోమవారం

1982వ సం. డిశంబరు 20 సోమవారం, శు. పంచమి : రా. 3.51, ధనిష్ఠ : 24.00, వర్జ్యం ఉ. 8.38 మొదలు 10.25 వరకు.

1982వ సం. డిశంబరు 21 మంగళవారం శు. షష్ఠి : తె 5.53, ధనిష్ఠ : ఉ. 6.59, వర్జ్యం : ప. 2.55 మొదలు 4.41 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. మార్గశిర శు. పంచమి : సోమవారం

డాక్టర్ కబుర్లు

గర్భసంచీలోనే శిశువు చనిపోవటం

గత నాలుగు వారాలుగా అబార్షన్ అవటానికి గలకారణాలనుగురించి, అబార్షన్ అయినప్పుడు కనబడే లక్షణాలను గురించి, చికిత్సా విధానాలను గురించి తెలియజేశాను.

శిశువు గర్భంలో ఉండేటప్పుడునెత్తురు మంచి ఆక్సిజన్ చేరవలసిన అవసరం ఉన్నది. శిశువు జీవించటానికి ఆరోగ్యంగా పెరగటానికి, ఈ ఆక్సిజన్ అత్యంత అవసరం అవుతుంది. ఈ ఆక్సిజన్ సరఫరాలో అవరోధం ఏర్పడినప్పుడు శిశువు చనిపోయే ప్రమాదం ఉన్నది. ఈ ఆక్సిజన్ సరఫరా తల్లి గర్భవతిగాఉన్నప్పుడుగాని, ప్రసవ సమయంలోగాని తగ్గిపోయేఅవకాశం ఉన్నది.

గర్భంలో నేశిశువు చనిపోవటానికి కారణాలు

తల్లికి, అనిమియా ఎక్కువగా ఉన్నా, హృద్రోగాలు ఉన్నా లేక పూపిరితిత్తులలో ఏవైనా రోగాలు ఉన్నా శిశువుకి ఆక్సిజన్ సరఫరా తగ్గిపోయే అవకాశం ఉన్నది. గత కొన్నివారాల క్రితం తెలియ జేసినప్రీ ఎక్లాంప్టిక్ టాక్సీమియా,ఎక్లాంప్సియా, మూత్రపిండాలవాపు, అతి మూత్రరోగం, సిఫిలిస్ మొదలయిన రోగాలు ఉన్నప్పుడు కూడా శిశువుకి ఆక్సిజన్ సరఫరా తగ్గే అవకాశం ఉంటుంది. తల్లినుంచి శిశువుకి రక్తం తీసుకు వెళ్లే అంబెలికల్‌కార్డ్‌లో ఏవైనా అవకతవకలు ఉన్నా ఇలా జరిగే అవకాశం ఉంటుంది. అలాగే తల్లి గర్భాశయానికి అనుక్కొని రక్తాన్ని అంచెలికత కార్డ్‌కి అందజేసే ప్లాసెంటాలో కొన్ని మార్పులు జరిగినా; కాల పరిమితికిముందే గర్భసంచీనుంచి విడిపోయినా శిశువు చనిపోయే అవకాశం ఉంటుంది.

శిశువులో ఏదైనా పుట్టుకతోనే వచ్చే లోపం ఉన్నా, మామూలుకన్నా ఎక్కువ కాలం గర్భంలోనే ఉండేపరిస్థితిఏర్పడినా, తండ్రి రక్తంలోని ఆర్. హెచ్. పాసిటివ్ ఫాక్టర్ శిశువునకి వచ్చి అది తల్లిలోని ఆర్ హెచ్ నెగెటివ్ ఫాక్టర్‌తో కలిసినప్పుడు కలిగే మార్పులవల్ల శిశువు చనిపోయే అవకాశం ఉంటుంది.

శిశువు చనిపోయినట్లు తెలుసుకోవటం ఎలా?

తల్లి గర్భంలో శిశువు కదలికలు లేకపోవటం, నెలలు పెరుగుతున్నకొద్దీ గర్భసంచీ పెరగకపోవటం, శిశువు హృదయ స్పందన వైద్యులు వినలేకపోవటం, ఎక్స్‌రే తీసి చూడటం, తల్లిమూత్రాన్ని గర్భం ఉన్నదీ లేనిదీ చూడటానికి పరీక్ష చేయించటం మొదలయిన వాటివల్ల శిశువు చనిపోయినదీ లేనిదీ వైద్యులకి తెలుస్తుంది.

చికిత్స :

కొందరు తల్లులకి మాత్రం గర్భంలో శిశువు చనిపోగానే జ్వరం, వాంతులు రావటం జరుగుతుంది. సాధారణంగా శిశువు చనిపోయిన మూడునుంచి ఎనిమిది వారాలలోపల తల్లి శరీరాన్నుంచి చనిపోయిన శిశువు విసర్జింపబడుతుంది.

శిశువు చనిపోయిందని తెలిసినా రెండు, మూడు వారాలు అలాగేవదలి వేయటం వల్ల ప్రమాదమేమీలేదు. అయితే కొందరు స్త్రీలు తమ శిశువు చనిపోయిందనితెలియగానే ఆ శిశువుని తీసివేయవలసిందిగా వైద్యులను కోరటం జరుగుతుంది.

అటువంటి సమయంలో తల్లికి గర్భం తీసివేయటానికి వైద్యులు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. వారు "సరంజుంక్షన్ చేసిగాని, గర్భసంచీలోనికే వేరు ఇంజక్షన్ చేసిగాని, లేక ఆపరేషన్‌చేసిగాని శిశువుని బయటికి తీయటం జరుగుతుంది.

– డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

దినఫలం

20–12–1982 సోమవారం

శక సం॥ 1904 మార్గశీర్షం– 29

* మేషం : నూతనమార్గాలలో వ్యాపారాన్ని అభివృద్ధిచేసే ప్రయత్నాలందు కొందరు ఏమగ్నులవుతారు, కొందరకు వ్యాపారలాభమున్నది. కొందరకు రాజకీయంగా మేలే.
* వృషభం : శతృవర్గీయులు బాగా యిబ్బందికలిగింప యత్నిస్తారు. పరిచితులలో గొడవలుఏర్పడే అవకాశమున్నది.
* మిథునం : మీ యత్నాలు సఫలం. మీ రాజకీయరంగప్రవేశం. వత్పలితం అనుభవించటం చెప్పదగినఅంశాలు కొందరకు ఆదాయలోపమున్నది.
* కర్కాటకం : నూతనమిత్రులకలయిక, నూతనబంధువులు హటాత్తుగా యింటికిరావటం, రాజకీయంగా మేలు జరగటం చెప్పదగినఅంశాలు.
* సింహం : వ్యాపారం సాఫీగాసాగిపోతుంది, నూతనవస్తుసేకరణకై చిన్న ప్రయాణాలు చేయవలసిరావచ్చు. రాజకీయంగా మేలే.
* కన్య : స్వల్పవ్యవహారాలలో, మాటకు మాటతో ఎదుర్కోవటంలో అనుకూలతకల్గుతుంది, గృహవ్యవహారం సులభంగా పరిష్కరింపబడగలదు.
* తుల : దూర ప్రయాణం చేయవలసి ఉన్నది. తద్వారా లాభసంపాదనకు అవకాశం, విందువినోదాలతో కొందరు కాలక్షేపంచేయటం సంభవం.
* వృశ్చికం : బంధువుల యింటికి చేరనున్నారు. మిత్రులు దాలకాలంగా విడిపోయిన ఒకరిద్దరు యిల్లుచేరనున్నారు రాజకీయంగాకొందరకు మేలే.
* ధనుస్సు : వృత్తిఉద్యోగాలలో చాలమందికి అనుకూలమే. పోయిన వస్తువులు సేకరించుకొనుటకై ప్రయత్నించటంలో దినంగడుస్తుంది.
* మకరం : వ్యాపారంలో లాభం వ్యవహారమూలంగాజయం, అధికారుల పెద్దలఆదరణ లభిస్తుంది రాజకీయంగా మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.
* కుంభం : ధనసంబంధంగా మీకు యిబ్బంది కల్గటం, దూరబంధువుల మూలంగా శుభవార్తాశ్రవణం. రాజకీయంగా మేలుజరుగుట చెప్పదగిన అంశాలు.
* మీనం : చుట్టుప్రక్కలవారితో యిబ్బందులు వ్యాపారంలో చిక్కులు రాకుండా చూచుకోవాలి ఎంతోసహనం ప్రదర్శింపదగినదినం, రాజకీయంగా మీరు సఫలీకృతులవుతారు

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

అమలాపురం విద్యార్థుల అభిప్రాయాలు

యువతరాన్ని దేశం ఉపయోగించుకుంటున్న తీరు

యువతరం చైతన్యానికి సంకేతం వక్రమంగా వినియోగించుకొంటే సమాజ శ్రేయస్సుకీ, దారితప్పితే అనర్థాల విషఫలాలకు కారణమైన ప్రభంజనం యువజనం.మరి మనదేశంయువతరాన్ని ఏవిధాన్నా నడిపిస్తోందో?—ఈ ప్రశ్నకు శ్రీ కో. సీ. ఛానోజీ రావుర్స్ కళాశాల (అమలాపురం) విద్యార్థినీ విద్యార్థుల సమాధాన ధోరణి పరిశీలించండి.

విదేశాలకు ప్రతిభావంతులు తరలిపోవుటకు కారణం ఎవరు ?

గత విద్యాసంవత్సరంలో క్రీడాకారిణులలో కాలేజీ ఆల్‌రవుండ్ చాంపియన్‌గా వచ్చిన బి. యస్. సి. చివరి సంవత్సరం చదువుతున్న కుమారి బి. శేషవేణి చర్చ ప్రారంభిస్తూ ఇలాఅన్నది:'యువతరాన్ని మనదేశం సరిగా ఉపయోగించుకోవడం లేదనే నా అభిప్రాయం. ప్రతిభావంతులైన డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు విదేశాలకు తరలి వెళ్ళిపోవడమే దీనికి ప్రబల నిదర్శనం. మనదేశంలో క్రీడా కారులకు కొరతలేదు. కాని తగిన ప్రోత్సాహం, శిక్షణ కరువయ్యాయి. విద్యారంగంలో రిజర్వేషన్ల పేరుతో యోగ్యులైన వారికి అవకాశాలు లేకుండా చేస్తున్నారు.

అన్నిరంగాలలో ముందంజ వేయాలనే ఉత్సాహం వున్న యువతులకు సమాజం సనాతనాచారాలనే కళ్లెం వేస్తోంది. ఈ దేశానికి వేళ్ళు మిగిల్చి, విదేశాలలో పూలూ పళ్ళూ పంచిపెట్టేటట్లా మనదేశం యువతరాన్ని జారవిడువకూడదని నా హెచ్చరిక.

రాజకీయ నాయకులు యువతరాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారు :

కళాశాలలో బి.ఏ. రెండవ సంవత్సరం చదువుతూ 'రాజాదళం'లో ప్రథమ కథకుడిగా బుర్రకథ లు చెప్పే యల్లమిల్లి ఫిలిప్‌రాజా యువతరం సక్రమ మార్గంలో నడవక పోవడానికి రాజకీయాలే కారణం అన్నారు. విద్యార్థులు రాజకీయ నాయకుల చేతుల్లో పావులై సమ్మెలకు, వివాదాలకు దిగుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంకల్పిస్తున్న రిజర్వేషన్లు కులాల మధ్య వుండే అంతరాలు తొలగి పోయేవరకు అవసరం.ఆ తర్వాత ఆర్థిక ప్రాతిపదికమీద రిజర్వేషన్లు వుండాలి..... దొంగ సర్టిఫికేట్లు సృష్టించి వీటిని దుర్వినియోగం చేసే పెద్ద మనుషుల్ని శిక్షించే విజయుతీ ప్రభుత్వానికి అవసరం .

రిజర్వేషన్ల పద్ధతి మార్పు అవసరం, ఈ విద్యా సంవత్సరానికి కళాశాల క్రమశిక్షణ కమిటీకి విద్యార్థి ప్రతినిధిగాఎన్నికయిన కె. వి. ఎస్. అప్పారావు తన ఆవేదనని ఇలా వ్యక్తం చేశాడు. 'యువతను దేశ ప్రగతి కోసం నిర్మాణాత్మక కార్యక్రమాలకోసం ఉపయోగించుకోవాలనే భావన ప్రభుత్వానికి కాని సమాజానికి కాని ఉన్నట్టు కన్పడదు.

వెనుకబడిన కులాలను, జాతులను రిజర్వేషన్ల ద్వారా ఉన్నత కులాలతో సమంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వం ఆశయం మంచిదేకాని ప్రస్తుతం ఆచరణలో వున్న పద్ధతి సవ్యమైనదికాదు. ఆర్థికంగానూ, సామాజికంగానూ అణగద్రొక్కపడ్డ కులాల నుంచి వచ్చే విద్యార్థులకు తగిన అన్ని సదుపాయాలా సమకూర్చి ఆర్థిక సహాయం తమే చెయ్యాలి కాని పిల్లగాలకు 'మార్కుల'లో వారికి 'కన్సెషను ఇవ్వడం మేధావంతులైన యువకులను దేశ ప్రగతికి ఉపయోగించుకోపోవడమే అవుతుంది.

పెద్దలు యువతరాన్ని అర్థం చేసుకోవడం లేదు :

'అంక్షలతో అదుపాజ్ఞలతో వృద్ధతరం యువతరానికి స్వేచ్ఛ నివ్వడంలేదు. ఈనాడు చిత్ర రంగంలో సాహిత్యరంగంలో యువతరం విజృంభించి చాదస్తాల నడ్డి విరగొట్టడం హర్షదాయకం. విప్లవాత్మకమైనచిత్రాల వలన దుష్ఫలితాలు ఉన్నప్పటికీ మేలేఎక్కువ జరుగుతుందని నానమ్మకం.

ఆస్తిలో కుమారులకు భాగంపంచియున్నట్టే కుమార్తెలకు కూడా కట్నంఇవ్వడంలో తప్పులేదు. ఆకాశవాణిలో ప్రసారమవుతున్న లలితగీతాలలో కేవలం అనుభూతి పరమైనవే గాక అభ్యుదయ దృక్పథం వున్న వాటిని కూడా ప్రసారం చెయ్యాలి. ఆకాశవాణిలో, చిత్రరంగంలో యువ గాయనీ గాయకుల్ని ప్రోత్సహించాలి. —అంటూ తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా బయట పెట్టింది గాయని కుమారి రూపాకుల రమాసుందరి.

యువత ఉపయోగపడే స్థితిలో లేదు:

ఇటీవల 'ఏషియాడ్' సందర్భంగా రాష్ట్ర క్రీడామండలి, ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ అకాడమీ నిర్వహించిన కార్టూన్ల పోటీలో బహుమతి గెలుచుకున్న బి. ఏ. మొదటిసంవత్సరం విద్యార్థి, ఎర్త్‌వూవ కార్టూనిస్టు, క్రీడాకారుడు డి. విజయకుమార్ యువతరం పనికి రాకుండా పోతోందని ఆందోళనచెందాడు.

'యువతరంలో నిశ్చిత మైన ఆలోచనా దోరణి క్రమశిక్షణ లేక, దారం తెగిన గాలి పటాల్లా గాలికి తిరుగుతున్నారు. తల్లిదండ్రులపట్ల, ఉపాధ్యాయులపట్ల, ఆడపిల్లలపట్ల విద్యార్థులు సంస్కార హీనంగా ప్రవర్తిస్తున్నారు. బాధ్యతా రహితంగా తిరుగుతున్నారు కుర్రాళ్ళు.

ఇలాంటి వాతావరణం ఏర్పడడానికి కారణాలు పనికిరాని విద్యా విధానం అనేక రాయితీలు ఉన్న పరీక్ష విధానం. డిటెన్షన్ పద్ధతి రద్దుచేయడం సన్నాహాలకు మూలకారణం!!

చదువుకొంటున్నారు'... అమ్ముతున్నారు...

కాలేజీలో వక్తృత్వపుపోటీలలో ఉత్సాహంతో పాల్గొనే బి. ఎస్. సి. (ద్వితీయ) విద్యార్థిని కుమారి కళ్యాణి ఇలా అన్నది.

'ఎవరికాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చేసేదే ఉత్తమమైన విద్య'అని స్వామి వివేకానంద అన్నారు. ప్రస్తుత విద్యావిధానం విద్యార్థులను వెన్నెముకలేనివారిగాతయారుచేస్తున్నది విశ్వవిద్యాలయాలు నిరుద్యోగులనుతయారు చేసే కార్ఖానాలయిపోయాయి. అక్రమ మార్గాల ద్వారా అన్యాయంగా ఆర్జిస్తున్న వారు వేలు లక్షలు పెట్టి చదువుకొంటున్నారు...ఆ లక్షలు వెచ్చించి డాక్టరు, ఇంజనీరు పట్టాలు కొనుక్కొన్న అబ్బాయిల్ని పెళ్ళిళ్ళ మార్కెట్లో లాభసాటి ధరకు అమ్ముతున్నారు.

డొనేషన్ల పద్ధతిని అరికడతామనే వినా దాలతో చెవులుచిల్లులు పడుతున్నాయి:కాని.. ఆ తరుణం ఎంతెంత దూరమో!

యువతరం ప్రతిభ పరిమళిస్తోంది:—

'ఆసియాడ్' సందర్భంగా రాష్ట్ర క్రీడా మండలి, ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ అకాడమీ నిర్వహించిన కార్టూన్ పోటీలో బహుమతి పొందిన యువ కార్టూనిస్టు కుసుమ శ్యాం మోహన్ (బి. ఏ. మొదటి సంవత్సరం విద్యార్థి) యువశక్తి మీద అపారమైన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

రాజకీయనాయకులు ఎవర్నివారు సంస్కరించుకుంటే.. ప్రజల్ని సంస్కరించినంత ఫలం. వారు 'యువసేన'ల పేరుతో విద్యార్థుల్ని రాజకీయాల్లోకి ఇరికించడం విచారకరం....

అంతటా అసంతృప్తి:

'యువతకు ఎలాంటి అవకాశాలుకల్పిస్తే దేశం బాగుపడుతుందో చెప్పలేను కాని ప్రస్తుతం వున్న వాతావరణాన్ని చూస్తే మాత్రం అసంతృప్తి కలుగుతోంది. ఈ సమాజంలో మాటలకీ చేతలకీ పొంతన లేదు. స్త్రీ అన్ని రంగాలలో పురుషుడితో సమానం కావాలని ప్రయత్నిస్తున్నరోజుల్లో స్త్రీలకు ప్రత్యేక కళాశాలలూ అనవసరం. ఆకాశవాణి ప్రత్యేక కవి సమ్మేళనాలలో యువతరానికి అవకాశం ఇవ్వకపోవడం, విచారకరం'..... అంటూ ఆవేశంగామాట్లాడింది. గత సంవత్సరం హితకారిణి సమాజంవారు కందుకూరి వీరేశలింగం గారిపై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందిన కుమారి ఖమర్ సుల్తానా. కళాశాలలో ఇంటర్, రెండవ సంవత్సరం చదువుతోంది.

అభిరుచికీ చదువుకీ సంబంధం లేదు:

ఈ సంవత్సరం వెంకట్ అవార్డుపోటీలోనూ క్రోకిల్ అకాడమీ కార్టూన్‌పోటీలోనూ మొత్తం నాలుగు బహుమతులందుకున్న వ్యంగ్య చిత్రకారుడు పోలిశెట్టి వీరభద్రరావు (శ్రీవల్లి) ఇలా అన్నారు.

తల్లిదండ్రులు విద్యార్థులకు వారి అభిరుచిననుసరించి 'ఒకేషనల్ గైడెన్స్' ఇవ్వాలి. ప్రభుత్వం ఉన్నతోద్యోగాలన్నిటికీ సమాన ప్రతిపత్తిని కల్పించాలి. ముఖ్యంగా యువతరాన్ని తీర్చి దిద్దే అధ్యాపకులు ప్రతిభావంతుల్లో ప్రథమశ్రేణి వారై వుండాలి. బ్రతకలేక బడిపంతులనే రోజులు పోయి వారికి ఆకర్షణీయమైన జీతాలు అవసరం.

దేశానికి యువతరం ఏం చేస్తోంది.

చర్చను ముగిస్తూ బి ఎస్. సి. చివరి సంవత్సరం చదువుతూ వీణా వాదనంలోనూ, కూచిపూడి నృత్యంలోనూ ప్రావీణ్యం వున్న కుమారి కె. రాజ్యలక్ష్మి దేవి తిరగబడి ప్రశ్నించింది.

'యువతరాన్ని దేశం ఉపయోగించుకొంటుందా అనికాదు— దేశానికి యువతరం ఏమిస్తోంది అని అడుగుతున్నా..? యువతరంలో నైతిక మైన విలువలు క్షీణించడం విచారకరం......ఎన్. ఎస్. ఎస్. పథకంలో విద్యార్థులు రోడ్ల నిర్మాణం, ప్రయోజన విద్యా బోధన మొదలైన కార్యక్రమాల్లో పాల్గొనడం హర్షదాయకం. స్వచ్ఛందసంస్థలు జేసీజ్‌లాంటి వినివాదీనిజాయితీతో సమాజ శ్రేయస్సుకు అంకితంకావాలి'

ఈ చర్చలో పాల్గొన్న పదిమందియువతీయువకులు మొత్తం మీద ఈ సమాజం, దేశం తమకు సరైన అవకాశాలు కల్పించడం లేదనే ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇంటర్వ్యూ: "పైడిపాల"

కుమారి కె. రాజ్యలక్ష్మీదేవి కుమారి బి. శేషవేణి కుమారి ఆర్. రమాసుందరి కుమారి ఎస్. ఖమర్ సుల్తానా ఆర్. ఎస్. కళ్యాణి

'శ్రీవల్లి' శ్యాంమోహన్ కె. వి. యస్. అప్పారావు 'విజయ్' వై. ఫిలిప్‌రాజా

యుద్ధకాండ

మామిళ్ళపల్లి పద్మనాభస్వామి

28వ సర్గ

ఏవ కోటి సహస్రేణ
శంఖానాం చ శతేన చ
మహాశంఖ సహస్రేణ
తథావృందశతేన చ 38
మహావృంద సహస్రేణ
తథాపద్మ శతేన చ
మహాపద్మ సహస్రేణ
తథాఖర్వ శతేన చ 39
సముద్రేణ చ తేనైవ
మహౌఘేన తథైవ చ
ఏవకోటి మహౌఘేన
సముద్ర సదృశేన చ 40
విభీషణేన సచివై
రాక్షసైః పరివారితః
సుగ్రీవో వానరేంద్రస్త్వాం
యుద్ధార్థ మభివర్తతే
మహాబల వృతో నిత్యం
మహాబల పరాక్రమః 41
ఇమాంమహారాజ ! సమీక్ష్యవాహినీం
ఉపస్థితాం ప్రజ్వలితగ్రహోపమాం
తతః ప్రయత్నః పరమోవిధీయతాం
యథాజయ స్స్యాన్నపరైః
పరాజయః 42

మహారాజా ! వెయ్యికోట్ల, మూరుశంఖాల వెయ్యి మహాశంఖాల, వందవృందాల వెయ్యి మహావృందాల, మూరుపద్మాల వెయ్యి మహాపద్మాల, మూరుఖర్వాల, వెయ్యి మహాఖర్వాల, మూరుసముద్రాల, కోటిమహౌఘాల– సంఖ్యమీద ఉన్నాది వానరవాహిని. దానికితోడు మంత్రులతో విభీషణుడు.... అలాటి మహాబలముతో సుగ్రీవుడు వచ్చాడు నీతో ఎదురునిల్చి యుద్ధం చెయ్యడానికి. స్వయంగా వానరరాజు మహాబలపరాక్రమాలుగలవీరాధివీరుడు.

మండుతూన్నగ్రహంతో గ్రహరాజులాగా ఎలా వెలుగుతూన్నాడో చూడు సుగ్రీవుడు. దాగా ఆలోచించు. సైన్యానికిసంబంధించి తారతమ్యం పరిశీలించు. పగవారివల్ల ఓటమి రాకుండాగెలుపువచ్చే ఉపాయం చూడు. అప్పైన వీ యిష్టం. అంతరంగికులుగా మేము చెప్పవలసేది చెప్పాము,

ఇది 28వ సర్గ

[సశేషం]



మచిలీపట్నంలోని అంజుమన్ – నూరుల్ – ఇస్లాం ఉర్దూపాఠశాల

కృష్ణాజిల్లాలో వున్న ఏకైక ఉర్దూ పాఠశాల

ఈ సంస్థ స్థాపిత హన్సీ మున్నీ (మెఖలిద్) ముస్లింలచే 1906 సం.లో కేవలంపాంఘికసంస్థగా(రాజకీయాలతో ప్రమేయంలేని) ముస్లింల సంక్షేమం కొరకు స్థాపింపబడినది. విద్యాబోధన, వివాహ విషయములు, వికలాంగులకు తోడ్పాటు, గ్రంథాలయ స్థాపన, మీలాద్ పబి, గ్యార్వీ (షరీఫ్, మొహరం) పండుగలు జరుపుట యీ సంస్థ ముఖ్యాశయములు. ఈ సంస్థచే స్థాపింపబడిన పాఠశాల "అంజుమనే—నూరుల్—ఇస్లాం స్కూల్"లో 8 వ తరగతి వరకు విద్యాబోధన వుండేదిది. ఈ పురాతన విద్యాసంస్థ నేటికి కళాశాల స్థాయికిచేరవలసినదిగాని పురోభివృద్ధికి ప్రోత్సాహము లేక ప్రస్తుతం 5 వ తరగతివరకు విద్యాబోధనకే పరిమితమైయున్నది. ఈ సంస్థ ఇండియన్ సొసైటీస్ యాక్ట్ క్రింద 1957 సం. లో రిజిస్టరుకాబడి గవర్నమెంటు వారిచే 1959 సం. లో రికగ్నైజ్ కాబడి అంజుమనే, నూరుల్ ఇస్లాం ఉర్దూ ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్'గా పరిగణింపబడుచున్నది. 5 వ తరగతి వరకు ఉన్న యీ పాఠశాలలో ముగ్గురుఉపాధ్యాయులుపేతనం మాత్రం గవర్నమెంటు వారిచే ఎయిడ్ లభించు చున్నందున ముగ్గురు ఉపాధ్యాయులే పనిచేయుచున్నారు. ఇందులో ఒక ఉపాధ్యాయునకు యీ అర్ధ సంవత్సరమునకు ఎయిడ్ గ్రాంట్ కాకన నూరు 6మాసములనుండి జీతము లేదు. కృష్ణాజిల్లాలో కెల్ల యిదొక్కటే ఉర్దూ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల. ఈ విద్యా సంస్థ మైనారిటీ మీడియా ప్రైమరీ స్కూలు. జి. ఒ. ఎం. ఎస్. నెం 808, తేది 11—8—81 ప్రకారం విద్యార్థుల హాజరు పట్టిక(రోల్), హాజరు (పెర్సెంట్) ననుసరించి ఈ సంస్థ 6 గురుఉపాధ్యాయ స్థానములకు అర్హత కలిగియున్నది. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, ఉర్దూ రేంజ్, విజయవాడవారి తనిఖీ రిపోర్టులలో కూడ"ఒక ఉర్దూ బోధనోపాధ్యాయుడు ఒక తెలుగు బోధనోపాధ్యాయుడువెంటనే మంజూరు చేయగలరు'' అని వున్ననూ ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే స్కూలులో పనిచేయుచున్నారు.

స్థానికముగా ఇదివరలోనున్న ఉర్దూ పాఠశాలల స్థానే ప్రస్తుతం మూడు పాఠశాలలు, ఒక పార్క్ స్కైస్ ఉర్దూ పాఠశాలను మాత్రంస్థానిక పురపాలక సంఘం నిర్వహించుచున్నది. ఈమూడింట ఒక పాఠశాలను నూరుద్దీన్ పేటనుండి వన్రేగూడెం తెలుగు పాఠశాలకు తరలించారు. ఈనూరుద్దీన్ పేటఉర్దూ ఎలిమెంటరీ పాఠశాల పరిస్థితి కూడ 5 తరగతులకు ముగ్గురు ఉపాధ్యాయులే. ఈ నూరుద్దీన్‌పేట మునిసిపల్ బాలుర ఉర్దూ ఎలిమెంటరీస్కూలు హయ్యర్ ఎలిమెంటరీ స్థాయినుండి ఎలిమెంటరీ స్థాయికి వచ్చినది ఈ స్కూలులో 5 గురు ఉర్దూ బోధనోపాధ్యాయులున్ను, ఒక తెలుగు బోధనోపాధ్యాయునకు శాంక్షన్ ఉన్నది ఉన్న 3 ఖాళీలలో తక్షణం ఒక ఖాళీ భర్తీ చేయవలసినది గాను, వన్రేగూడెం నుండి నూరుద్దీన్ పేటకు తరలించని తనిఖీ రిపోర్టులలో రిమార్కు ఉన్ననూ ఎట్టి చర్య జరుగలేదు ముస్లింలపేట అయిన నూరుద్దీన్ పేటలో ఉర్దూ పాఠశాలలేదు. మైనారిటీవర్గమైన ముస్లింలకు ఉర్దూ విద్యాభ్యాస సౌకర్యముల పరిస్థితి ఇట్లున్నది.

జిల్లా అంతటికీ ఒకటిగా ఉన్న మైనారిటీ వర్గము (ముస్లింల)కు చెందినయీ ఏకైక మైనారిటీమీడియా ప్రైమరీ స్కూలు "అంజుమనే నూరుల్ ఇస్లాం ఉర్దూ ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్ మచిలీపట్నం"కు మైనారిటీ మీడియా ప్రైమరీ స్కూల్సుకు వర్తించు అన్ని సదుపాయములు సకాలములో సమకూర్చిన దీని పురోభివృద్ధికి దోహదము కాగలదు. సంస్థ ఆశయము పూర్తిగా నెరవేరును. నూరుద్దీన్‌పేట మునిసిపల్ బాలుర ఉర్దూ ఎలిమెంటరీ స్కూలును వెంటనే నూరుద్దీన్‌పేటలోనే వెలకొల్పి, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసిన మైనారిటీ వర్గమైన ముస్లింలకు న్యాయం చేకూరును.

– వీడుగు రామలింగయ్య

లేఖలు

కేరళలో కలయిక

అర్యా. "ఒక పార్టీలో చేరి, ఆ పార్టీ నాయకుడిని లేదా నాయకురాలిని అతిగా పొగుడుతూ పేచీలు తీసుకురావటానికి ప్రయత్నించేబదులు బయటఉండి పోటీ తీసుకురావటం మంచిది" అని మీరు వ్యక్తంచేసిన అభిప్రాయం (నవంబర్ 26)తో విజ్ఞులూ, వివేకవంతులూ, పూర్తిగా ఏకీభవిస్తారు. నిజానికి, కాంగ్రెస్ ఒక కలగూరగంపగా కాక, మధ్యే మార్గాన్ననుసరించే వారందరికీ కూడలి స్థలిగావుంటే, అలాగే దేశంలోని మితవాదులందరూ ఒక పక్షంగానూ, అతివాదులందరూ ఒకపక్షంగానూ ఏర్పడితే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఆరోగ్యవంతంగా, సంతృప్తికరంగా పనిచేయడానికి వీలుకలుగుతుంది. ఏమైనా కేవలం అధికార వ్యామోహంతో పదవుల సంపాదనం కోసం కాంగ్రెసు వర్గాలన్నీ ఏకమైతే మేలుకన్న కీడే జరుగుతుంది. త్యాగనిరతి, సేవానురక్తి సైద్ధాంతిక ప్రాతిపదికలమీద రాజకీయ పార్టీలు చీలినా కలిసినా మంచిదే అలాగాక సంకుచిత వ్యక్తిగత స్వార్థప్రయోజనాలే రాజకీయ నిర్ణయాలకు ప్రదాన కారణాలైతే సామాన్య ప్రజలకు వాటి విషయంలో ఎలాంటి అనక్తి వుండదు.

శ్రీఎన్. హెచ్. రామశర్మ, లెక్చరర్, పొలిటికల్ సయిన్స్ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ ఎండ్ సయిన్సెస్, తిరుపతి–517502.

అరబిక్ స్కూలు

అర్యా. పువకొండలో 11వ, ఒకటవ వార్డులకు సంబంధించిన అరబిక్ హైస్కూలుకు పోవుదారిలోవుండు వీధి ప్రజలు విన్నవించుకోవడమేమనగా, హైస్కూలుకు పోవుటకు పిల్లలు దారి లేనందున చాలా కష్టాలు పడుచున్నారు. ప్రక్కనే మందిసీటి కొళాయియొక్కమురికినీరుపోవుటకు ఏమాత్రం కాలువ లేక నీళ్ళన్నీ గుంటలుగా ఏర్పడి దారి లేకపోయినది. సంవత్సరములో ఒకసారియైనను వీధిలో చెత్త వూడ్చుటకు రారు. ఇకరాత్రి వీధిదీపములేక పిల్లలు వృద్ధులు చాలా అవస్థపడుచున్నారు. స్థానిక రాజకీయనాయకులు వీధులలో ఏమాత్రము అవసరము లేకపోయినను ట్యూబ్‌లైట్లు, బందలుపరచి వారి మన్ననలు పొందుతున్న పంచాయతీవారికి నా అభినందనలు అందరూ సమానమే అని చెప్పే ఆఫీసర్లే ఇలా పెడచెవిన వేయడం అర్థము కాకుండ వున్నది. వాళ్ళు మాత్రమే ఇళ్ళ గుత్తలు చెల్లిస్తున్నట్లు ప్రవర్తిస్తున్నారు. అందులకే మేము కూడ ఈసారి ఇళ్ళ గుత్తలు కట్టదంలేదు అని పత్రికాముఖమున తెల్పదమయినది.

ఎ ఖలీల్, (అరబ్బిక్ హైస్కూల్) మరియు వీధిలో వుండే ప్రజలు, పువకొండ (అనంతపురం)

వల్లధనం

ఆర్యా, ఆంధ్రపత్రిక దినపత్రికలోని లేఖలు శీర్షిక (నవంబరు 24లో వల్లధనం – బి. సోమేశ్వరరావుగారు వ్రాసిన లేఖ నవ్వు పుట్టించింది. ఎన్నో ఏళ్ళ అనుభవంతో, ఎందరో ప్రముఖ దేశాల అధినేతల ప్రశంసలు పొందిన భారతరత్న ఇందిరాగాంధీమీద మరి తెలుగుదేశం నాయకులు విమర్శలు చేయడంలేదా ? వాళ్ళకు ఉన్న అర్హత ఏమిటని అల్లా ప్రకటనలు యిస్తున్నారు. ఇకపోతే ఆయన సినీరంగంలో ఉండగా ఏ కాలేజీకైనా దానేషన యిద్వారా ? మిత్రులు బి. ఎస్. గారికి ఒకమాట. కాంగ్రెస్ ఏమి చేసింది అని అడిగారు కదా. మన ముఖ్యమంత్రి కె. వి. బి గారు మధ్యాహ్నపు భోజన పథకాలు శ్రీశైలం డామ్, ధవళేశ్వరం ప్రాజెక్ట్ మొదలగునవి ఆయన అధికారంలోకి వచ్చేకేచేసారు. మరి వీటిని మీ తెలుగుదేశం చేయగలదా ? తమిళనాడు ముఖ్యమంత్రి రామచంద్రన్‌గారు 6 నెలల శాసనసభ్యుడిగా ఉండి అప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. కాని మనవాడు డైరక్ట్‌గాముఖ్యమంత్రి పదవికి కిన్ను వేశాడు ఇది ఆయన తెలివితక్కువతనం మాత్రమే అని బి. ఎస్. గారిని గ్రహించగోరుతాను.

పి. ప్రతాప్, ప్రెసిడెంట్, బ్లూ స్టార్ కల్చరల్ అసోసియేషన్. ద్వారకానగర్, విశాఖపట్నం–530016.

జాతకం – ఫలం

అయ్యా : ది. 1–12–82 నాటి దినపత్రిక ఆంధ్రపత్రికలో 4వ పేజీలో "లేఖలు" అనే శీర్షిక క్రింద శ్రీ గాదె పాటి ఏడుకొండలరావు "సిద్ధాంతి"గారు కడియం రాజమండ్రి తాలూకా గారిచే తెలియచేయబడిన "తులారాశి–ఫలితములు" అనే ఉపశీర్షికలోనిది గోచార అసమగ్రచక్రం. 12 రాసులకి కిరాసులే ఉన్నాయి. కేవలం గోచార గ్రహ సంపత్తి మాత్రమే అందు వ్రాయబడి ఉన్నది.

దీని ఆధారంతో శ్రీ రామారావుగారి ఒక్కరికేకాక ఆ రాశికి చెందిన నక్షత్ర పాద జనితులందరికీ–న్నీ ఆ ఫలితములు సమన్వయం అగును.

అందులో ఎక్కడా కనీసం శ్రీ రామారావుగారి జన్మనక్షత్రం కాని లేక జాతకచక్రం కాని లేక దశాంతర్దశ కాలముల వివరాలు కాని తెలుపబడలేదు.

ప్రస్తుత వాతావరణాన్ని ఊహించి కేవలం గోచారస్థితితో సమన్వయం చేసి చెప్పిన ఫలితం సరియైనదిగా పరిగణింపబడదు. సామాన్యులు భ్రమించి జ్యోతిశ్శాస్త్రమే అనుకుంటారు.

కనుక శ్రీ సిద్ధాంతిగారు శ్రీ నందమూరి తారకరామారావుగారి జాతకం సంపాదించి అందులోని గ్రహస్థితి ప్రస్తుతం వారిదశ . అంతర్దశావారిగా ఆయా గ్రహాల బలాబలానుసారంగా ఫలితం గుణించి దాన్ని గోచారంతో సమన్వయంచేసి సిద్ధాంతంగా ఇదిగో ఈ కారణాలచే ఇలా జరుగుతుంది అని వారు ఆధారములతో సహా చక్కని వ్యాసంగా ప్రకటించితే వారి పేరు పెరుగుతుంది

మంత్రవాది లక్ష్మీనారాయణశాస్త్రి తెలుగు పండితుడు, గొల్లమామిడాడ 533 344.

లెక్చరర్ల కొరత

అర్యా, మాకళాశాల ఇచ్ఛాపురంలో వున్న జూనియర్ కళాశాల. మా కళాశాలలో ఒక కెమిస్ట్రీ లెక్చరర్, ఇంగ్లీషు లెక్చరర్ లేరు. కాబట్టి ముఖ్యంగా సైన్స్ విద్యార్థులు చాలా బాధపడుతున్నారు. అందు వలన దయ ఉంచి అతి త్వరలో లెక్చరర్స్‌ను ఇచ్ఛాపురం జూనియర్ కళాశాలలో వేయగలందులకు ప్రార్థిస్తున్నాము.

ఎ. మాధవరావు. పి వి యర్ ఇంటర్ జి జె కాలేజీ, ఇచ్ఛాపురం 532 312.



కొత్తప్రభుత్వం ఏం చేయాలి?

రూ. 25/ లు పారితోషికం పొందిన వ్యాసం

అ మ లు కా వ లి సి న వి

కొత్త ప్రభుత్వం ఈ క్రిందివి అమలు చెయ్యాలని సూచించు చున్నాను.

1. శాసనసభలో స్త్రీలకు సరియైన ప్రాతినిధ్యం, మరియు వారి మాన, ప్రాణాలకు రక్షణకల్పిస్తు ఉపాధి చూపించాలి, వరకట్నంకొరకు ప్రత్యేకంగా చట్టంతీసుకొచ్చి నిర్బంధంగా అమలుజరిగేలా చూడాలి.

2. ఏదైనా ఒక పార్టీటిక్కెట్టుపై ఎన్నిక అయినవ్యక్తి మరోపార్టీకి మారినపుడు తన శాసనసభ్యత్వాన్ని వదులుకోవాలి.

3. మంత్రివర్గము వీలయినంత చిన్నదిగావుంటు అన్నికులాలకు జిల్లాలవారీగా (సుమారు 30 మందితో) ప్రాతినిధ్యం కల్పించాలి.

4. నిరుద్యోగనివారణకు రాష్ట్రంలో ప్రాధాన్యతఇస్తు పారిశ్రామికంగా అభివృద్ధికి కృషిచేయాలి.

5. అవినీతి కార్యక్రమాలకు పాల్పడినవారిపై సరియైనవిచారణ జరిపించేవరకు వారిని ఆ శాఖకు తాత్కాలికంగా దూరంగావుంచి నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

6. విద్యకు అధికప్రాధాన్యత ఇస్తు నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ముమ్మరచర్యలు ప్రారంభించాలి.

7 భారతీయవైద్యానికి ప్రాధాన్యతఇస్తు గ్రామాలలో ఎక్కువగా వైద్యసౌకర్యాలు నెలకొల్పాలి.

8. మైనారిటీలకు, హరిజన, గిరిజన ,(ఆర్థిక) వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి తీసుకొని ఆదుకోవాలి.

9. రైతులకు ఆధునిక వ్యవసాయపద్ధతులలో వారికిశిక్షణఇప్పించి అవసరమయంలో వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

10 మధ్యాహ్న భోజనపథకంలో ఎలాంటి అవాంఛనీయ (అవకతవకలు) ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

— ఏ. యం. ఆర్. మోహనా చార్యులు, వల్లిగొండ.

అమ్మ కావాలా! అన్న కావాలా?

"అమ్మకావాలా! అన్నకావాలా! ఆంధ్రావని అంతటా ఈ వివాదం ప్రతిధ్వనిస్తుంది రెండూవద్దు! అన్నం కావాలి అని ఆక్రోశించేబడుగు జీవుల బ్రతుకుల వెతలను ఎవరూ పట్టించు కొవడం లేదు ఎన్నికలు రానే వచ్చాయి అతి రథ మహారథులంతా చతురంగబల సమేతంగా ఎన్నికల కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధంఅవుతున్నారు ఏ కృష్ణుడు చక్రం వేసినా ఆగవు.

ఎవరొచ్చినా మన బ్రతుకు ఇంతే అని నిర్లిప్త వైఖరితో వున్నవారు పెరుగుతున్నారు ఇది ప్రజాస్వామ్యానికేఅత్యంత ప్రమాదకరమైన ధోరణి. దేశ భవితవ్యాన్ని తీర్చిదిద్దాల్సిన మేధావంతుల్లో యీ ధోరణి అసలే పనికిరాదు. ఈ ఎన్నికల్లో వోటెవరి కివ్వాలి? సామాన్యుడు సందిగ్ధపడు తున్నాడు. అతలా కుతలం అవుతున్నాడు. ఏరేంగిత శక్తి అపారంగా వుందని భావించే పత్రికల వాళ్ళు వూహాగానాలు కూడా ఒక్కొక్కప్పుడు తప్పులో కాలేస్తాయి. ప్రజల నాడిని పట్టుకోవటంలో "ఫెయిల్యూర్సు" గత ఎన్నికల్లో బాగా జరిగినాయి. ఈసారి మరింత జరుగుతుందనిపిస్తోందివాతావరణం చూస్తూంటే, అప్పటికంటే ఎన్నో వింతలూ, విడ్డూరాలు మస్తుగా వున్నాయి.

తెలుగువారు అదేమి ఖర్మమో కాని వామపక్షాల మీద అభిమానం చూపిస్తారు. కాని అధికారం యివ్వరు. అంతేకమ్యూనిస్టు లెంత యేకమైనా ఎంత క్రమ శిక్షణ నిబద్ధత కలిగినా ప్రతిపక్షంలాగనే మన రాష్ట్రంలో వుండిపోక తప్పదు. ఇక భారతీయ జనతా సంగతి చూస్తే అదేదో ఉన్నత తరగతుల, మేధావులపార్టీగా కనబడుతుందేతప్ప, వాళ్లెంత గొంతు చించుకున్నాఅట్టడుగు మనిషికి అందులో "మజా" కనిపించదు.

ఇక లోక్‌దళ్, కాంగ్రెస్ జె, కాంగ్రెస్ యస్, రిపబ్లికన్— ఇత్యాదిపార్టీల సమైక్య హర్షదాయక మైనప్పటికి అధికారం కోసం జరిగే పోరాటంలో అదొక సింధువు మాత్రమే. రెండు సింహాలు పదవి కోసం పోరాడుకొంటుంటే చిట్టెలుకలు ఏమైనా ముందుకు పోతే యేమవుతుంది చెప్పండి. పైగా యివన్నీ మాతృసంస్థనుంచి వేర్పాటుపడిన వేరే పాయ్యిలే గదా!

ఇక అధికారం కోసం జరుగుతున్న యీ సంగ్రామంలో మిగిలినవి రెండే రెండు. కనుకనే "అమ్మకావాలా! అన్న కావాలా!" అన్న వివాదం చెవులు చిల్లులు పడేలా వినిపిస్తుంది. ఇంతవరకూ అమ్మ వారెవరో, అన్న వారెవరో యుద్ధమిద్దంగా తేలటం లేదు. అందులోంచి యిందులో యిందులోంచి అందులోకి హై జంప్, లాంగ్‌జంప్ పోటీలు భారీయెత్తున జరుగుతుంటే సామాన్యుడువిస్తుపోయి చూస్తున్నాడు.

ఇప్పుడే యిలా వుంటే ఒకరుగెలిస్తే యింకా యెలా వుంటుందో! అవి దిగాలు పడుతున్నారు. "అమ్మ మనుషులు, అన్న మనుషులు కులాభిమానాలతో గంగవెర్రులెత్తుతున్నారు. డబ్బులేనిపార్టీ అభిమానులు పరస్పర నిందారోపణలుచేసుకొంటున్నారు. తెలుగుదేశాన్ని కమ్మ దేశంఅంటే ఐ కాంగ్రెస్‌ను రెడ్డి కాంగ్రెస్ అంటున్నారు. పార్టీఫిరాయింపులు చేయనని ప్రమాణపత్రం తీసుకున్న తెలుగుదేశం వారి చర్య కొంతవరకూ అంధకారంలో ఆశాకిరణంలా వున్నది.

అమ్మ యేలుబడిలో అగచాట్లు పడుతున్న ఆంధ్రులు "అన్న కోసారి అవకాశం యిస్తే బాగుంటుంది మరి. ఆ మాటకు వస్తే అన్న కూడ దెబ్బతీస్తే దింపే అధికారం యెలాగూ ప్రజలదే కదా! అందుకే ప్రతిపక్షాలకు గూడ మరిన్ని సీట్లు వచ్చేటట్లు చేస్తే బలమైన ప్రతిపక్షం అధికార వర్గంవారిని "ఖబడ్దార్" అంటుంటుంది. అదిమనకు చాలా అవసరం గదా! ఈ ఎన్నికలలో అధికారపక్షం దెబ్బ తినటం గూడ రాష్ట్రాభ్యుదయం దృష్ట్యా అవసరమే. అవినీతి యీ పునాదులలోంచి విజయ సౌధాల నిర్మాణం జరగాలి. ఆత్మాభిమానం అందరూ అలవరచుకొంటే ప్రాంతీయపార్టీల అవసరమే వుండదు. మరిప్పుడు యేమయినా ప్రాంతీయ పార్టీ పాలిస్తున్న తమిళనాడులో ధరలు తక్కువలనేఆశ బూచిలా తెలుగువాణ్ణి వెన్నాడు తోంది. ఆ లెక్కన అక్కడికన్న సస్య ధాన్యాల ఉత్పత్తి మన రాష్ట్రంలోనే యెక్కువ. మరి మన ఖర్చుయేమిటో? యీ ధరలు యిలా వున్నాయి.

ఇంకో సంగతి. చీటి మాటికి ఎన్నికలొస్తే తెలుగువారు భరించలేరు.అందుకే అమ్మకావాలో అన్న కావాలో గట్టిగాచెప్పాల్సిందే కాని నాన్చుడు వ్యవహారం పనికిరాదు. తెలుగు దేశానికి (రాష్ట్రానికి) ఈ ముచ్చటగా తిప్పలు,సమస్యలువున్నాయి. మరి క్రొత్త ప్రభుత్వం అందుకు మనసార పూనుకొంటుందా మరి! కొత్తొక వింత! పాతొక రోత! వేచి చూద్దాం.

— "సుచంద్ర.

ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికుల దీనారావము

2

(గత సంచిక తరువాయి)

పదివేల నుండి 18 వేల అడుగుల ఎత్తువ ఎముకలు కొరికేఎంచు పర్వత శ్రేణిలో నిద్రాహారములు సైతం లెక్కచేయక, యింటి వద్ద తల్లి పోయినా భార్య పోయినా? పిల్లలు అనాథులైనా? ఎన్ని కష్టములు ఎదురైనా పై వారు తమకు యిచ్చిన ఆజ్ఞను ఆఖరు గుండు ఆఖరు జవాను ఎరకు నిలబడి ప్రాణం ధారపోసి అయినా తమ బాధ్యతను పూర్తిగా దేశాన్ని వెన్నెముకగా నిర్వర్తించుచున్నారు.

దేశ సేవకై తమ ప్రాణములు బలి యిచ్చిన వీరులు, అవయవములు కోల్పోయిన వికలాంగులు, భర్తలను బాసిన భార్యలు' కుమారులను కోల్పోయిన మాతలు, తండ్రిని కోల్పోయిన బిడ్డలు, ఎందరో వున్నారు. వారి గోడును చూచి ఆదుకొనుట ధర్మము గదా?

యిలా తమ రక్తమంతా దారపోసి సంసార సుఖములు తగ్గించుకొని 20 సం.లు నుండి 32 సం.లు డిస్టింగ్యూష్డ్ —అండ్ గాలంటు సర్వీసు చేసి, అనేక గౌరవ పతకములు, బిరుదులు పొంది, పేరుగాంచి పెద్దవారి మన్ననను పొంది సేవానంతరము పదవీ విరమణ చేసి వచ్చిన వారలు ఎందరో వున్నారు.యీ రోజులను బట్టి వారికి వచ్చే కొద్దిపాటి పింఛనుతో చాలీచాలక నానా బాధలు పడుతున్నారు.

రిటైర్డు జవానులకు మన ప్రభుత్వం వారు, భూమిలేని వారికి బంజరు భూములు, గృహవసతి లేని వారిని వసతి, ఉద్యోగ సౌకర్యములు,మరియు యితర సదుపాయములు చేయగలవని, ఏవేవో ఆశలు చూపించి యున్నారు. కాని తగినంత కార్యరూపములో ఏమియు కన్పించుటలేదు.

యితర రాష్ట్ర ప్రభుత్వములు, మాజీ సైనికుల పిల్లలకు సాంకేతిక కళాశాలలో ఎక్కువ సీట్లు, బంజరు భూములు, గృహవసతి, వారి వారి హోదాలను బట్టి ఉద్యోగ సౌకర్యములు కల్పించుచున్నారు. మన రాష్ట్రములో చాలామందికి ఆఫీసర్లు హోదాలు కూడ తెలియక అతి చిన్న పదవులకు, యింటరువ్యూలు పంపుచున్నారు. యిది చాలా విచారకరమైన విషయం. ఏ బంజరు భూమికైనా దరఖాస్తు, లేక ఉద్యోగమునకు అప్లికేషన్ పెట్టుకొని ఏ ఆఫీసులో అడుగు పెట్టినా, వారికి స్థానం ఎంత ఉన్నదో అందరకు తెలిసినదే. అతను గజిటెడ్ ఆఫీసరు అయినా అంతే, వారికి వచ్చే ఆ కొద్ది పింఛనుతో ఎందరిని సంతోష పెట్టాలి. ఏలా సంతోష పెట్టగలడు. ఆలా జరిగినా అంతా అయిన తరువాత ఆఖరున ఏ పుణ్యాత్ములదో ఒక చేయి అడ్డువచ్చి నిలిచి పోవుచున్నది. ఆలా అతను సర్వీసు అవంతరం తెచ్చుకొన్న ప్రావిడెంటు ఫండు డబ్బులు కాస్త ఖర్చు అయిపోవుచున్నవి. యిదే మన వీరజవానుల గోడు.

పై విషయములు అన్నియు స్వయముగా గౌరవనీయులు ముఖ్యమంత్రులు గా. శ్రీ జలగం వెంగళరావు గార్కి, గా. శ్రీ టి. అంజయ్య గార్కి విన్నవించుకొని యున్నాము.

సహృదయులైన ప్రభుత్వం వారు మరియు సీనియర్ ఆఫీసర్లు యీదీన జవానుల కష్టసుఖములను శాంతి హృదయముతో పరిశీలించి బంజరు భూములు మంజూరు చేయుటలోను, గృహవసతి సాంకేతిక కళాశాలలో ఎక్కువ సీట్లు మంజూరు చేయుటలోను వారి వారి హోదా ననుసరించి ఉద్యోగ వసతి కల్పించుటలోను తగు సహాయం చేసి యితర రాష్ట్రాల కన్నా మిన్నగా ఉందురని మన వీరజవానుల తరఫున మరియొకసారి ప్రభుత్వం వారిని సహృదయులైన ఆఫీసర్లను కోరుచున్నాము. యిన్ని బాధలు భరించి తమ దేశం తమ ప్రజల కొరకు ప్రాణం అర్పించగల వీరజవానులు వారి సమస్యల కొరకు అవసరం అయితే ఏ త్యాగానికైనా వెనుదీయరు. గదా?

జై హింద్ — జై జవాన్.

(అయిపోయింది)

ఆ. కెప్టెన్. టి. శేషయ్య

ప్రెసిడెంటు మాజీ సైనిక సంఘము, నిడదవోలు.

నాగేశ్వరరావు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిష్టరు ఆఫీసు : 14:14:21 మల్లిఖార్జునరావు వీధి, విజయవాడ 3

ప్రజలనుంచి, వాటాదార్లనుంచి ఫిక్సెడ్ డిపాజిట్లు/ఋణములు

అంగీకరించుట/పునరుద్ధరించుట జరుగును

ష ర తు లు, ని బం ధ న లు

1. కనీస మొత్తం రు. 2000 లు లేదా ఆపై రు. 1000లో హెచ్చింపబడు మొత్తమునకు డిపాజిట్లు అంగీకరించడం/పునరుద్ధరించడం జరుగుతుంది'
2. డిపాజిట్లు / ఋణములు కనీసపరిమితి 1 సంవత్సరమునకు, గరిష్ఠపరిమితి 2 సంవత్సరముల కాలమునకు అంగీకరించబడును.
3. దరకాస్తుఫారములో పేర్కొన్నటువంటి షరతులు, నిబంధనలకు లోబడి డిపాజిట్లు ఋణములు అంగీకరించడం జరుగుతుంది. దరకాస్తు ఫారములు విజయవాడలోగల రిజిష్టర్డు కార్యాలయంలోనూ, హైదరాబాదు, నెం.5—9—49, బషీర్‌బాగ్‌లోని మా బ్రాంచి కార్యాలయమందును లభ్యము కాగలవు.
4. డిపాజిట్లు / ఋణముల తిరిగి చెల్లింపులుగాని, వడ్డీచెల్లింపులుగాని, డిపాజిటు చేయబడిన ఆయా ప్రదేశములలోని కంపెనీ బ్యాంకర్ల, క్రాస్ చేసిన చెక్కులద్వారా చెల్లించబడుతుంది.
5. కొత్తగా దరకాస్తు పెట్టుకొని డిపాజిట్లు పునరుద్ధరించుకోవచ్చును.
6. తిరిగి చెల్లించేగడువు ముగియకముందే, డిపాజిటు మొత్తాలను తిరిగిచెల్లించే హక్కు కంపెనీకలిగియుంటుంది.
7. వడ్డీని ప్రతి ఆరునెలలకు అంటే ఏప్రిల్ 30న మరియు అక్టోబరు 31న ఈక్రింది రేట్లుపై చెల్లించబడుతుంది.

ఒక సంవత్సరానికి	సాలుకు 13%
రెండు సంవత్సరాలకు	సాలుకు 14%
(డైరెక్టర్ల నుండి)	సాలుకు 12%

1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 58ఏ క్రింద సవరించిన 1975 కంపెనీల నిబంధనల ప్రకారం (డిపాజిట్లు అంగీకరించు విషయంలో) కంపెనీయొక్క వివరాలు.

I. కంపెనీపేరు : నాగేశ్వరరావు ఎస్టేట్స్ (ప్రైవేట్‌లిమిటెడ్, 14-14-21 మల్లిఖార్జునరావువీధి, విజయవాడ-3

II. స్థాపించిన తేది : 4 మే 1955.

III. వ్యాపారము : వార్తాపత్రికలు, తదితరపత్రికలను, అనగా ఆంధ్రపత్రిక (దినపత్రిక), ఆంధ్రసచిత్రవారపత్రిక (వారపత్రిక) భారతి (మాసపత్రిక)లను విజయవాడ, హైదరాబాద్‌లలోని కంపెనీ స్వంతరోటరీ మరియు ఆఫ్‌సెట్ ముద్రణ యంత్రములపై ప్రింటుచేసి ప్రచురిస్తున్నది.

IV. మేనేజిమెంటు బోర్డుఆఫ్‌డైరెక్టర్ల కంట్రోలు మరియు, సూచనల మేరకు మేనేజింగ్ డైరెక్టరుచేకంపెనీ నిర్వహించబడుచున్నది.

V. బోర్డుఆఫ్ డైరెక్టర్లపేర్లు, చిరునామా, వృత్తి.

పేరు	చిరునామా	వృత్తి
1. శ్రీ ఎస్. రాధాకృష్ణ (మేనేజింగ్ డైరెక్టర్)	నెం. 1, లజ్ ఎవెన్యూ, మైలాపూరు, మద్రాసు—4	డైరెక్టర్.
2. శ్రీమతి ఎస్. కామాక్షమ్మ	నెం. 1, లజ్ ఎవెన్యూ, మైలాపూరు, మద్రాసు—4	డైరెక్టర్.
3. శ్రీ ఎస్. నాగేశ్వరరావు	నెం. 1, లజ్ ఎవెన్యూ, మైలాపూరు, మద్రాసు—4	డైరెక్టరు
4. శ్రీ పి.హెచ్. పూర్ణచంద్రరావు	కేరాఫ్ విజయసీక్సర్స్, గాంధినగరం,విజయవాడ—3	డైరెక్టర్.

VI. గడచిన మూడు ఆర్థిక సంవత్సరములలోను పన్నులు, డివిడెంట్లు కేటాయింపులకు ముందు, తర్వాత కంపెనీ లాభాలు (ఆడిట్‌కాబడిన బ్యాలెన్స్ షీట్లు నుండి అంకెలు)

30 ఏప్రిల్ సం. అంతమునకు	పన్నుకు ముందులాభము	పన్నుతర్వాత లాభము	ప్రకటించిన డివిడెంటు
1980 (నష్టము)	రు. 3865 (నష్టం)	రు. 3865	లేదు.
1981 (నష్టము)	రు. 152005 (నష్టం)	152005	లేదు.
1982	రు. 39721	రు. 39721	లేదు.

VII. ఆడిట్ కాబడిన గడిచిన రెండు బ్యాలెన్సుషీట్లలో సూచించిన కంపెనీ ఆర్థిక స్థితిగతుల సంగ్రహామము.

1	2 అప్పులు	3 30.4.1982 నాటికి ఆడిట్‌కాబడిన లెక్కలలో ఆర్థిక సంవత్సరానికి అంకెలు	4 రెండుకాలంలో సూచించిన ఆర్థికసంవత్సరానికి ముందు 30.4.1981 నాటికి అంకెలు	5 ఆస్తులు	6 30.4.1982 నాటికి ఆడిట్‌కాబడిన లెక్కలలో ఆర్థిక సంవత్సరానికి అంకెలు	7 రెండవ కాలంలో సూచించిన ఆర్థిక సంవత్సరానికి ముందు 30.4.1981 నాటికి అంకెలు
	షేర్‌కాపిటల్	2,55,000	2,20,000	ఫిక్సెడ్‌అస్సెట్స్	12,53 756	13,67,727
	రిజర్వులు & సర్‌ప్లస్	5,91,356	5,55,234	పెట్టుబడులు	11545	11,545
	సెక్యూర్‌డ్‌లోన్స్	13,99,931	15,17,165	కరెంటుఅస్సెట్స్	48,22,867	41,58,947
	అన్‌సెక్యూర్‌డ్‌లోన్స్ అండ్ డిపాజిట్లు	2,77,000	5,01,000	లోన్స్‌అండ్ అడ్వాన్సెస్	1,94,541	1,30,248
	వర్తమానఅప్పులు కేటాయింపులు	37,59,452	28,75.068	మిసలేనియస్ ఖర్చులు, లాభాలు, నష్టం అకవుంటు		
	మొత్తం	62,82,739	56,68,467	మొత్తం	62,82,739	56,68,467

	30—4—1982	30—4—1981
VIII. కరెంట్ లయబిలిటీస్ కేటాయించబడలేదు	నాటికి రు.	నాటికి
లెటర్‌ఆఫ్ క్రెడిట్ ద్వారా కొనుగోలుచేసినముడిసన్నువులు	5,29,000	రు. 31,79,750
IX డిపాజిట్ల ద్వారా కంపెనీ సేకరించగలమొత్తం		రు. 2,96,000
X ఆర్థిక సంవత్సరమునకు ముందు రోజున (30.4.1982) ఉన్నటువంటి నగటు డిపాజిట్లు.		రు. 1,19,000

XI ఈ ప్రకటన తేది నాటికి, అన్‌క్లెయిమ్స్ డిపాజిట్లుమినహా నోవర్‌డ్యూ డిపాజిట్లు కంపెనీ కలిగి యుండలేదని యిందు మూలంగా కంపెనీ తెలియ జేస్తున్నది.

XII. కంపెనీ యిందు మూలంగా ప్రకటించుచున్నది.

1. 1975 సవరించిన కంపెనీ నిబంధనలను (డిపాజిట్లు అంగీకరించుటకు) కంపెనీ గౌరవిస్తున్నదని, 31 మార్చి 1983న ఆలోగా డిపాజిట్లు గడువు పూర్తయ్యేలోగా తిరిగి చెల్లించవలసిన [illegible] బ్యాంకులో అవసరమైన మొత్తం జమచేయబడినది.
2. డిపాజిట్ల మొత్తాలు తిరిగి చెల్లించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పూచీ ఉంటుందనే నిబంధన, ఇందులోలేదు.
3. కంపెనీ అంగీకరించిన డిపాజిట్లు అన్‌సెక్యూర్‌డ్‌లోన్సు. ఇవి ఇతర అన్‌సెక్యూరుడ్ లయబిలిటీస్‌తో పాటు పరిగణించబడతాయి.
4. డిపాజిట్లుద్వారా, పునరుద్ధరణ ద్వారా వచ్చిన మొత్తాన్ని కంపెనీ వర్కింగ్ కాపిటల్ క్రింద ఉపయోగించుకొనవచ్చును.

XIII (1) ఈ ప్రకటన, కంపెనీబోర్డుఆఫ్ డైరెక్టర్ల అమోదము మేరకు యివ్వబడుచున్నది.

2. ప్రకటన అంశము, కంపెనీయొక్క బోర్డు ఆఫ్‌డైరెక్టర్లచే 25-11-1982న జరిగినసమావేశంలో ఆమోదించబడినది.
3. బోర్డుఆఫ్ డైరెక్టర్లచే ప్రకటన అంగీకరించినపుడు మెజారిటీ సంఖ్యలో డైరెక్టర్లు సంతకంగల ఈ ప్రకటనకాపీని, రిజిస్ట్రార్‌ఆఫ్ కంపెనీస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారికి రిజిస్ట్రేషన్‌కోసం దాఖలు చేయబడినది.

మద్రాసు,
తేది : 25—11—1982

ఫర్ నాగేశ్వరరావు ఎస్టేట్స్‌ప్రైవేట్ లిమిటెడ్,

(సం.) ఎస్. రాధాకృష్ణ,

మేనేజింగ్ డైరెక్టర్.

ఖమ్మంజిల్లాలో తెలుగు దేశం పట్ల మోజులేదు

ఖమ్మం, డిశెంబరు 19: ఖమ్మంజిల్లాలో ప్రాంతీయ పార్టీ "తెలుగుదేశం" పట్ల వివిధ వర్గాల ప్రజలను కలిసి విచారించగా పలు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

పార్టీ జెండా పెట్టుకుని, వివాదాలు చేసేవారంతా అదే పార్టీకి వోటు వేస్తారనేది అనుమానమే, శ్రీ రామారావుకు రాజకీయ పరిజ్ఞానం ఏమీ లేదని, పాలకపక్షాన్ని గద్దె దించాలన్న కోరిక కలవారు ప్రతిపక్షాలతో చేతులు కలిపి తన మొండిచెయ్యి చూపించాడని ఒక రాజకీయ నాయకుడు అన్నారు.

ఈ దేశంలో రాజ్యాంగాన్ని నడిపే అర్హత, అనుభవం ఎవరికైనా వున్నాయంటే అది శ్రీమతి ఇందిరా గాంధికి మాత్రమే వుందని, అసలు ఆదుపరి ఇండియా "కుక్కలు చింపిన విస్తరి" అవుతుందని. తాను శ్రీమతి ఇందిరా గాంధి పార్టీకే వోటు వేస్తానని ఒక మహిళ తన అభిప్రాయం వ్యక్తం చేసింది.

ఇదివరకులాగే కొత్త ప్రభుత్వం స్థాపించి మంచి పనులు చేస్తానని రామారావుచెప్తుంటే ఏదో ఒక్కసారి వోటు వేద్దామనుకుంటున్నట్లుగా పాల వ్యాపారి చెప్పాడు.

రామారావుకు చాలా 'బంపర్' వుందని, మంచి చరిత్ర కల రాజకీయ పార్టీలవారు అతని వద్దకు పొత్తుకు వెళ్తే, వారిని నిరాకరించిన తీరుపై తనకు కోపం వచ్చిందని అంతకు ముందు అతని పార్టీకి తన వోటు వేద్దామని వున్నా ప్రస్తుతం ఆ ఉద్దేశ్యం లేదని, తాను మాత్రం కమ్యూనిస్టు పార్టీకే వోటు వేస్తానని ఒక ముస్లిం యువకుడు అన్నాడు.

నాకు "బర్రె" యిచ్చినా "గొర్రె" ఇచ్చినా మా అమ్మే యిచ్చింది, మా అందరికి వ్యవసాయానికి అప్పులిచ్చింది. పాకలు వేయించింది ఆ అమ్మకు కాకపోతే మరొకరికి ఎవరు వోటు వేస్తారు అని ఒక వృద్ధ హరిజనుడు తన అభిప్రాయం చెప్పాడు.

మా అన్న పార్టీకే మా వోటు వేస్తామని, మాకు ఈసారి ప్రభుత్వం స్థాపించే అవకాశం వస్తుందని ఒక యువకుడన్నారు.

ఈ జిల్లాకు కమ్యూనిస్టుల జిల్లా అని పేరుందని, ఏదో ఒకటి రెండు తప్ప పూర్తిగా అన్ని స్థానాలు కమ్యూనిస్టులకే వస్తాయని ఒక రాజకీయవాది అంచనా.

ఒక్క స్త్రీని గద్దె దింపేందుకు ఇంత మంది మగవాళ్ళు ప్రయత్నం చేస్తున్నారని, ఏంతమంది రామారావులయితే ఒక్క ఇందిరా గాంధి అవుతారనీ, పైన వుండి ఉపన్యాసాలు యిచ్చేవారికి, పనిచేసే వారికి, చాలా తేడా వుంటుందని, మహిళలంతా తనకు తెలిసినంతవరకు ఇందిరా గాంధికే వోటు చేస్తారని ఒక సామాన్యుడు తన అభిప్రాయం తెలిపారు.

ఈ ఎన్నికల తేదీని నిర్ణయించటం శ్రీమతి ఇందిరా గాంధి రాజకీయ చతురతకు నిదర్శనమని, రామారావుకు ఇందిరను విమర్శించే అర్హత కూడా లేదని, ఇటీవల శ్రీమతి ఇందిరా గాంధి తన పర్యటనలో రామారావు పేరు ఎక్కడా ప్రస్తావించలేదని "ఏండుకుండ ఎప్పుడూ తొణకదు" అనిఒక ఉద్యోగిఅన్నారు.

"నాకు పార్టీలతో పని లేదని, తనకు ఎవరు రు. 50 యిస్తే వారికే తనవోటు వేస్తాను." అని దాపరికంలేకుండా, ఒకతను తన కోరికను వెల్లడించారు.

ఈ భిన్న మనస్తత్వాలు గల వారి వ్యక్తిగత అభిప్రాయాలు సేకరించిన తర్వాత ప్రాంతీయ పార్టీ పట్ల ఈ జిల్లాలో ఆదరణ ఎంత వరకు వుందనేది ఆలోచించండి.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజక్టుల ద్వారా నల్గొండజిల్లాకు సాగు నీటికై కృషి

శ్రీశైలం ఎడమకాల్వ, పోచంపాడు ప్రాజెక్టుల ద్వారా నల్లగొండ జిల్లాలో సాగుకు తాము తీవ్ర కృషి చేస్తున్నట్లు నల్గొండ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. మల్లారెడ్డి చెప్పారు.

జిల్లాలోని వివిధ సమస్యలపై ఆంధ్రపత్రిక విలేఖరి అడిగిన ప్రశ్నలకు ఇటీవల శ్రీ మల్లారెడ్డి సమాధానాలుఇస్తూ శ్రీమతిగాంధి20 సూత్రాల పథకాన్ని జిల్లాలో అమలు పరుస్తున్నామన్నారు.

మంచినీటి సౌకర్యం

దుర్భిక్షం వలన నీటికొరత ఏర్పడినది. ప్రతి గ్రామానికి ఏ విధంగానైన మంచి నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశముతో యుద్ధ ప్రాతిపదికపై కార్యక్రమంచేపట్టామని,ఇప్పటివరకు జిల్లాలో 4.512గొట్టపు బావులు వేయగా 4.361 గొ.బావుల సఫలీకృతమై మంచినీటి కొరతనుతీర్చాయి. ఈ సంవత్సరము వివిధ పథకాల క్రింద 820 గొ.బా త్రవ్వడమైనది. సుమారు 113 లక్షల వ్యయంతో 60 గ్రామాలలో వివిధ గ్రామీణ నీటిసరఫరా పథకాలు చేపట్టాము.

ఈ సంవత్సరం కుటీరానికి వేయి రూపాయల చొప్పున 7.135 కుటీరాలకు మంజూరు ఇవ్వగా నేటికి 6.530 కుటీరాలు నిర్మించారు. 82—83 సం.నకు 4545 కుటీరాల నిర్మాణమునకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రూ. 2500 పథకం క్రింద 301 గృహాలు నిర్మించటం జరిగింది. 1982—83 సం.లో రూ నాల్గువేల పథకం క్రింద 4455 గృహాల నిర్మాణానికి ఆదేశించారు.

గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పథకము ద్వారా ఈ సంవత్సరము 50 గృహాలు పూర్తిచేశాము. ఇంకా 41 గృహాల పని చురుకుగా జరుగుచున్నది.పట్టణ శాశ్వత గృహనిర్మాణ పథకం క్రింద రూ 8 వేల పథకంలో 42 గృహాల నిర్మాణం చేపట్టారు.

12వేల హరిజనకుటుంబాలకు దారిద్ర్యం నుంచి విముక్తి

ఈ సంస్థద్వారా ఇప్పటివరకు 18971 మంది హరిజనులకు రూ 508.55 లక్షలు వివిధ బ్యాంకుల ద్వారా ఋణాలు యిప్పించటం జరిగింది.

82—83 సం.లో 12 వేల హరిజన కుటుంబాలను దారిద్ర్యరేఖ నుండి అధిగమింప చేయుటకు లక్ష్యముగా నిర్ణయించటమైనది. వ్యవసాయము, పట్టు, పశుగణాభివృద్ధి పరిశ్రమలు, సామాజిక అడవులు ఇతర వృత్తులకుగాను,5435కుటుంబాలకు సబ్సిడీ అనుబంధంగా పథకములు రూపొందించి రూ 212 లక్షల ఋణము సమకూర్చింది. సబ్సిడి లేకుండా 6.555 కుటుంబాలకు రూ 228 లక్షలఋణము మంజూరు చేయబడుతుంది.

హరిజనులకు పంపిణీ చేయబడినమిగుల భూములు అభివృద్ధి పథకం క్రింద ఈ సంవత్సరం [illegible] 750000 కేటాయించి. బావులకు, ఎద్దులకు, పరికరాలకు సమకూర్చి 130 ఎకరాల భూమి సాగులోకి తెచ్చుటకు మంజూరు చేయబడినది. ప్రత్యేక ఉపాధి పథకం క్రింద 162 మందిహరిజనుల ఋణగ్రహీతలకు వివిధ బ్యాంకుల నుండి 305100లు అప్పులు యిప్పించినారు. 32 మంది హరిజనులకు వివిధ వృత్తుల క్రింద రూ 34800 వ్యయంతో శిక్షణ ఇప్పించారు.



జిల్లాపరిషత్ చైర్మన్ నల్లగొండ

వికలాంగుల సంక్షేమం

జిల్లాలో 537 మంది వికలాంగులకు మొత్తము 463263 రూ ఆర్థికం సహాయంచేయబడినది. 375 మందికి గ్రాంటుగా ఆర్థిక సహాయం 133 మందికి అవయములు, పరికరాలు యివ్వడమైంది. 10 మంది వికలాంగులకు వివిధ బ్యాంకుల నుండి రూ 56 వేలు అప్పులు యిప్పించి20 శాతం మార్జిన్‌మని క్రింద రూ 11580 ఇవ్వటం జరిగిందని చైర్మన్ వెల్లడించారు.

వె.త. సేవా సహకార సంఘం సక్రమంగా ఇప్పటి వరకు 17,635 మందికి రూ. 588.48 లక్షల మేరకు వివిధబ్యాంకుల నుండి ఋణాలు ఇవ్వబడినది.

1982—83 సం.లో 1.805 కుటుంబాలకు రు 30.05 లక్షలు వ్యవసాయం, పశుసంపద, పరిశ్రమ, వృత్తులకు ఋణాలు ఇచ్చుటకు పథకములు రూపొందించనైనది.

ప్రత్యేక ఉపాధి పథకం క్రింద 118 మందికి వివిధ పథకాలకై రూ311404లు మార్జిన్ మనీగా ఋణము యివ్వనైనది. మిగులుభూమి అభివృద్ధి పథకం క్రింద రూ 80 వేలు ఖర్చుచేసి 40.52 ఎకరాల భూమిని సాగులోనికి తెచ్చుట ద్వారా 23 కుటుంబాలకు లాభం చేకూర్చటం జరిగిందని చైర్మన్ తెలియ జేశారు. గ్రామీణాభివృద్ధి సంస్థద్వారా ఈసంవత్సరం 4.771 మందికి రూ 58.432 లక్షల సబ్సిడీ అందచేయడమైనది. 1982—83 సంవత్సరంలో వివిధ రంగాలలో సదుపాయాలకొరకు 12 లక్షల ప్రణాళికను ప్రభుత్వ ఆమోదమునకు పంపించటం జరిగిందని తెలియ చేశారు.

షెడ్యూల్డు కులాల సంక్షేమం

హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల బలహీన వర్గముల వారికి ఇండ్లస్థలాలు చేకూర్చటానికి ఈ సంవత్సరం రూ 8.02.005లు ఖర్చు చేసి 120.74 ఎకరాల భూమిని సేకరించి 1.774 మంది హరిజనులకు, 461 గిరిజనులకు, 1.830 మంది వె.త. మరియు 164మంది ఇతరులకు పంపిణీ జరిగింది. హరిజన, వె.త.విద్యార్థులకై 145 వసతి గృహాలలో రూ 10572445ల వ్యయంతో 16824 మంది విద్యార్థులు నివసించుచున్నారు. వారికి సామగ్రి సరఫరా కూడా జరిగింది.

విద్యాభివృద్ధి

విశ్వవ్యాప్త నిర్బంధ ప్రాథమికవిద్యా కార్యక్రమము క్రింద 6నుండి11 సం. వయస్సు గలవిద్యార్థులను3.185మంది మరియు11 నుండి 13సం. వయస్సు గల విద్యార్థులను 1.007 మందిని చేర్చుట జరిగింది.

ఈ సంవత్సరం 54ప్రాథమిక పాటశాలలను ఉన్నత పాటశాలలుగా మార్చుట జరిగింది. 8 ప్రాథమికోన్నత పాటశాలలుఉన్నత పాటశాలలుగా మార్చనైనది. జిల్లాపరిషత్ ఆదీనములో 173 ఉన్నత పాటశాలలుగలవు. 10వ తరగతి పరీక్షలలో 13 హైస్కూల్సులో నూటికి నూరుశాతము ఫలితాలు సాధించినవి. రాష్ట్ర శాతము 61.07 కాగా ఈ జిల్లాలో సాధించిన శాతము 66.50 ఉండటము గమనార్హము.

మధ్యాహ్న భోజన పథకము : ఈ పథకం వలన 1885 పాటశాలల్లో 205050 మంది విద్యార్థులకు భోజన వసతి కలిగినది.

అనియత విద్యాకార్యక్రమం

14 సంవత్సరముల వయస్సు కలవార్కి జిల్లాలో 200 అనియత విద్యా కేంద్రములు నిర్వహించబడుచున్నవి. ఈ సంవత్సరం అదనంగా ఆరు సమితులలో 300 కేంద్రములు మంజూరుకు ప్రతిపాదనలుపంపటం జరిగిందని చైర్మన్ తెలిపారు.

నిత్యావసర వస్తువుల సరఫరా :జాతీయ ఉత్పత్తి పథకం క్రింద జిల్లాలో సుమారు 1300 చౌకదుకాణాల ద్వారా బియ్యం, పంచదార, గోధుమలు, పామోలిన్‌నూనె, కిరోసిన్ పంపిణీ జరుగుతుంది.

పారిశ్రామిక ప్రగతి : జిల్లాలో ఇప్పటి వరకు 8భారీ మరియు మధ్యతరహా పరిశ్రమలు 3.811 లక్షల పెట్టుబడితో స్థాపించటం జరిగింది. ఇంకా 13 భారీ, మధ్యతరహా పరిశ్రమలు 4,803 లక్షల పెట్టుబడితో స్థాపించనున్నారు. వీటిలో 4 మినీ సిమెంట్ ప్లాంట్స్, 2ఆముదము పరిశ్రమలు,2ఔషధ పరిశ్రమలు, 5 ఇతర పరిశ్రమలున్నవి. వీటి వల్ల 2331 మందికి ఉద్యోగ అవకాశం కలదు. ఈ సంవత్సరం 73 చిన్నతరహా పరిశ్రమలు రూ 104 లక్షల పెట్టుబడితో నెలకొల్పబడుచున్నవి.

ఖరీఫ్‌పంటకాలంలో వర్షాలులేనికారణంగా 11,920హెక్టార్లవేరుశనగ,జొన్న 5500 హెక్టార్లలోసన్నధాన్యములు, 2వేలఎకరాలలో ఆరుతడి పంటలు పండించుటకుగాను ప్రత్యామ్నాయ పంటల పథకం రూపొందించవలసి వచ్చింది.వేరుశనగవిత్తనములు,క్రిమిసంహారక మందులు రాయితీపై ఇచ్చే ఏర్పాటు చేయబడినది. వరి ఖరీఫ్ బావుల క్రింద గింజ గట్టిపడు దశలో సాగర్ ఆయకట్ట క్రింద పాలు పోసుకొను దశలో దోమపోటు సంభవించటంవల్ల కొంత నష్టం జరిగిందన్నారు. ఆయకట్టు పొలాలకు మొవ్వ, చంపుపురుగు, లద్దెపురుగు, నామాలపురుగు ఆశించినందున సస్యరక్షణ కార్యక్రమము చేపట్టి క్రిమి సంహారక మందులు రాయితీ పై సమకూర్చుట జరిగినది.

కులాంతర వివాహములు : ఈ పథకం క్రింద నలుగురు కులాంతర వివాహాలు జరుపుకొన్న జంటలకు రూ 1000 వంతున నాలుగు వేలు మంజూరు చేశామని తెల్పారు.

ఆర్. టి. సి. ఆఫీసర్ల సంతాపం

విజయవాడ, డిశంబరు 19 : ఆర్. టి. సి. ఆఫీసర్ల సంఘం రీజినల్ మేనేజర్ శ్రీ పి. ఎస్. రంగన్ అధ్యక్షతన సమావేశము హైదరాబాదు ప్రమాదంలో స్టోర్సు ఆఫీసరు శ్రీ శ్రీనివాసన్ మృతిచెందటం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సభ్యులు ఒక రోజు వేతనాన్ని సేకరించి ఆయన కుటుంబ సభ్యులకు పంపాలని నిర్ణయించారు.

ఇంటర్ 2వ సం సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిశంబరు 19: అక్టోబరులో నిర్వహించిన ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము. ఈ పరీక్షలలో తప్పినవారు మళ్ళీ పరీక్షలు వ్రాసేందుకు అపరాధరుసుము లేకుండా ఫీజు జనవరి 20లోగా కట్టాలి. అపరాధ రుసుము రూ. 20తో కలిసి ఫీజు కట్టేందుకు ఆఖరుతేదీ జనవరి 31.

హైదరాబాదు

మొదటితరగతి

485778
489407 11 836 42

రెండవతరగతి

483900
485144
486131 546 929
48 335
488390
489634 762
490209

మూడవతరగతి

483266 283 321 536
484647 794
485731 984
486118 135 926 36
487195
488835 924 84 88
489289 339 409 672
759 862
490023 40

కంపార్టుమెంటల్

483265 68 69 71 72
74 75 76 77 80 81 82 84
87 88 89 90 91 93 95 ట
99 307 08 09 16 17 18
23 31 32 39 42 43 45 47
54 57 58 59 61 67 77 421
26 33 34 37 43 48 50
51 54 64 69 77 95 99 502
05 07 12 13 19 24 27 28
30 34 35 53 56 60 87 90
92 97 602 21 22 24 71
715 17 22 28 32 37 38 39
42 44 45 47 48 50 53 56
57 58 64 69 79 81 85 88
90 834 39 47 48 49 50
55 57 63 72 74 76 80 86
87 90 91 93 94 97 99 907
11 14 20 21 22 23 25 28
30 31 34 35 37 38 39 40 41
491025 30 36 39 40 43
44 46 50 53 55 58 60 63
64 66 67 76 77 80 82 85
90 92 98 99 101 03 05
05 10 12 13 16 17 21 ట
24 28 29 34 36 38 39 40
44 46 49 51 52 55 56 62
63 70 71 73 76 85 227 ట
31 32 34 35 42 51 53 55 56
58 61 63 68 73 82 84 85
87 96 99 303 07 08 11
13 17 19 23 30 40 42 44
47 48 49 51 52 54 56 60
63 64 65 67 69 424 37
50 512 13 14 16 25 27
28 32 ట 35 37 41 42 45
65 618 20 21 22 27 30
31 34 ట 40 42 44 48 49
51 52 53 55 59 61 ట 73
75 ట 78 81 83 ట 87 89
90 731 38 39 44 48 52
53 54 56 57 59 61 63 86
87 92 838 40 42 43 44
46 49 52 53 56 61 63
65 ట 72 74 ట 77 80 83
87 88 92 96 ట 900 ట 04
10 12 14 19 22 23 26 ట
29 32 35 40 45 46 47 50
ట 54 57 59 61 64 65 72
74 76 79 ట 84
485081 82 87 93 103
13 25 27 38 62 70 84 92
205 06 07 12 20 21 25
43 44 51 58 61 91 92 99
301 02 09 13 14 17 22
32 42 48 56 73 75 76 79
80 82 87 89 95 404 08
51 53 54 63 76 77 79
503 04 05 06 10 12 19
24 27 31 32 36 37 39
42 45 53 54 56 60 61
62 65 67 68 69 78
81 629 44 53 56 57 59
60 70 72 85 708 09 13 18
20 23 25 34 77 80 84
86 87 88 93 94 95 99
802 03 06 10 11 12 17 18
20 22 24 ట 29 70 73 77
79 85 89 99 907 15 23 24
29 33 38 48 49 59 64 66
68 73 76 77 85 90
486003 06 10 12 19 21
27 31 32 76 77 80 81 82
85 87 89 91 92 93 96 97
98 99 100 02 07 10 14 21
22 23 28 29 32 33 39 45
47 212 13 14 90 92 96 98
99 348 67 77 80 84 94
98 420 40 50 53 54 66
73 79 87 90 91 538 41 45
54 56 57 58 61 63 80 82
89 91 605 08 82 84 86 90
93 95 99 700 01 02 04
05 10 11 13 15 17 18 19
20 22 23 30 76 77 90 93
94 802 49 908 13 14 18
20 27 31 35 40 53 55 56
58 60
487000 05 56 59 61 160
62 65 66 69 70 71 75 76
77 85 86 87 89 92 98 240
42 60 61 63 74 320 23 26
39 42 43 47 49 52 68 78
79 87 89 96 98 400 01 03
06 07 12 14 22 27 30 32
34 36 37 39 ట 42 48 50
51 54 56 61 62 67 74 75
77 84 86 90 95 500 02 ట
06 49 603 23 26 ట 29 35
36 39 42 54 55 72 84 86
95 728 29 34 36 37 47 48
50 51 58 62 72 73 81 88
89 97 98 805 20 67 98
902 08 11 57 58 59 68 88
95 96
488014 27 30 31 36 49
50 55 58 59 65 73 76 77
85 87 90 95 98 100 08
16 18 19 22 29 30 38 41
51 54 78 80 86 88 91
204 13 30 32 33 37 38
40 45 49 53 55 59 64 69
79 87 311 13 24 30 33
50 63 66 76 80 86 500
02 03 04 05 09 10 14 16
24 26 28 29 32 39 41 42
45 58 62 63 95 600 03
10 23 29 34 41 43 45 47
49 56 69 77 83 85 98 700
01 02 05 08 13 14 16 19
20 25 31 32 34 35 39 41
43 44 46 51 53 60 61 62
05 66 71 72 78 94 96
800 07 08 10 11 13 16
19 20 29 34 41 43 46 48
67 73 86 89 96 910 14
15 18 38 42 54 61 66 71
98
489004 16 21 22 32
35 38 40 42 ట 46 54 61
62 63 65 70 83 88 93 94
96 97 107 13 16 21 24
26 28 30 39 41 52 53 56
61 62 63 68 71 73 78 81
82 85 93 95 96 98 204
06 10 12 ట 15 17 19 20
72 99 301 ట 04 06 07 09
11 21 23 32 34 ట 38 86
90 94 406 08 13 15 18
29 30 37 38 39 44 46 47
53 55 60 62 64 67 68 73
74 76 79 80 81 86 89 93
95 99 502 03 04 87 88
ట 92 95 97 604 06 08
16 17 18 21 22 24 28 35
37 38 39 41 42 44 60 62
ట 68 70 74 78 83 85 89
91 92 95 ట 99 701 02 05
06 07 10 11 17 61 69 70
73 74 77 79 82 85 86 834
37 43 45 49 52 63 65
66 68 71 75 77
923 25 30 40 41 46 47 54
63 72 75 77 82 85 92 93
94
490008 10 17 21 32 33
34 41 95 102 06 16 17 22
24 26 30 32 36 37 38 39
40 41 43 47 90 216 23 28
29 75 92 307 16 31 32
33 34 37 38 39

విత్ హెల్డు

483310 38 40 65 425 57
503 38 39 43 50 98 600
04 05 08 74 833 917 26
484248 71 72 302 34
50 71 ట 75 416 17 22
29 30 31 ట 36 41 44 45 47
51 53 55 96 98 99 500
01 03 ట 06 44 61 68 72
75 76 77 680 795 977
485032 148 297 338
90 518 30 51 729 30 805
13 14 15 19
486111 24 ట 27 36 37
38 41 51 93 96 97 202
03 04 05 18 19 23 30 31
32 38 41 93 94 97 300
02 443 94 569 639 772 807
937 38 39 51
487051 60 272 78 329
497 757 488176 235 312
61 73 81 93 723 812 882
913 44 82
489175 200 01 09 330
767
490217 221 22 24 99 300
01 02 03 05 06 09 11 12
13

సికిందరాబాద్

ఫస్ట్ క్లాస్

490605
491072

సెకండ్ క్లాస్

490926
491242

థర్డ్ క్లాస్

490468
491082 593

కంపార్టుమెంటల్

490407 12 15 22 31 40
42 69 81 84 87 91 501 05
19 24 25 30 33 34 35 38
39 49 54 95 604 06 10 13
16 63 70 71 72 75 78 81
83 87 88 717 25 46 47 56
61 66 70 ట 73 80 83 86
87 89 90 91 92 805 09
10 12 13 14 17 20 22 39
42 43 44 53 59 61 62 67
913 21 27 29 31 32 33
37 39 41 44 45 47 51 54
63 64 67 69 73 74 75 77
78 80 83 88 91 93 95
98 99
49100 01 04 05 07
ట 11 13 14 15 18 20 21
22 66 67 68 69 75 76 79
81 86 89 92 93 94 95 97
99 105 07 08 10 12 14
20 23 29 30 32 33 37 81
82 86 99 201 03 05 22 24
31 54 64 65 67 70 304 06
07 09 10 13 14 23 30 32
34 38 50 53 ట 56 79 80
84 90 95 97 98 405 06
09 10 13 17 19 20 23 24
25 28 29 37 502 03 05
10 20 27 30 34 43 50 58
70 74 75 76 81 94 95 96
607 10 17 27 28 704 07
12 21 28 34 37 39 51 55
58 61 62 63 65 67 69 72
76 77 79 94 97 800 04
09 12 20 22 27 34 37 38
39 40 45 87 93 97 900
03 12 13 17 18 23 38 91

విత్ హెల్డు

490457 620 718 54 88
863
491017 70 71 73 102
24 25 26 97 211 608 759
60 836

రంగారెడ్డి

రెండవ తరగతి

46660

మూడవ తరగతి

467266

కంపార్టుమెంటల్

466478 80 84 96 97
515 ట 22 57 62 69 70 71
78 80 82 83 91 97 600 01
02 03 12 14 15 20 31 32 33
47 48 52 97 98 700 03
05 09 10 16 18 19 24 25
28 29 37 38 47 54 57 63
65 68 70 72 73 74 76 81
84 90 91 92 93 834 90 91
96 959 61 66 67 70 81 85
97
467038 39 41 43 44 46
47 49 52 55 56 58 59 61
63 69 109 12 19 ట 22 26
30 76 77 78 80 81 82 84
85 87 88 89 91 94 97 99
201 15 19 26 27 34 36 39
40 42 47 48 51 64 67 69
72 74 75 80

విత్ హెల్డు

466563 642 43 50 58
743 89 833 44 988
467066 108 32 74 209
14 22 65

అదిలాబాద్

ఫస్ట్ క్లాస్

464230 32 343 44 45
476 971

సెకండ్ క్లాస్

464231 33 35 36 50 62
93 95 96 360 93 96 97 400
01 63 530 35 37 39 49 51
55 919 22

థర్డ్ క్లాస్

464237 47 79 91 92
99 394 453 524 29 33 34
606 45 920

కంపార్టుమెంటల్

463927 37 39 44 47 52
53 64 83 94
464003 04 45 59 67 89
92 93 94 100 03 06 13 19
21 27 ట 30 36 40 41 42 63
72 74 83 84 88 228 29 34
41 45 48 56 58 59 60 61
63 64 65 66 67 69 73 74
75 77 80 81 82 84 85 86
87 89 97 301 42 49 50 65
66 67 69 71 73 79 81 83
85 86 88 442 46 52 54 56
57 70 72 73 79 80 81 82
83 87 92 95 96 97 99 505
07 13 17 20 21 27 31 44
45 47 52 53 54 56 58 59
60 61 98 614 18 27 29 30
32 33 34 35 36 38 39 40
47 48 51 52 55 59 60 61
704 05 06 07 08 09 10 13
14 15 17 18 19 20 ట 28
842 45 46 52 54 56 58 71
914 15 16 17 18 24 26 27
3

విత్ హెల్డ్

464079 80 187 300

మహబూబ్ నగర్ జిల్లా

మొదటి తరగతి

470232
471192 286

రెండవ తరగతి

469923
470431
471188 91 224 96 ట 99
333 472 73 870
472000 162 315

మూడవ తరగతి

469986
470224 82
471042 20 22 26 87 370
365 66
472041 343

కంపార్టుమెంటల్

469211 12 17 18 22 24
26 28 29 30 39 40 41 60
61 75 78 79 80 86 87 90
91 93 94 305 18 19 21 23
24 26 36 37 38 42 66 79
80 82 83 84 86 88 89 90
91 93 94 402 03 06 09 11
13 14 16 21 26 52 83 91
93 94 99 502 03 07 08
10 11 13 15 16 31 33 97
602 04 10 18 28 42 56
60 64 67 71 72 73 74 75
88 96 704 05 06 14 20 23
25 26 27 30 32 33 35 822
23 25 26 32 33 34 35 36
37 42 44 45 47 49 50 51
54 55 57 59 61 63 69 72
75 76 77 78 80 85 89 91
92 98 900 10 12 18 21 22
24 66 69 71 74 75 81 89
91 99
470003 04 11 12 14 22
26 27 32 42 48 60 68 84
86 90 106 13 15 19 28
31 33 34 35 38 89 97 98
208 09 10 20 27 34 43
50 51 52 56 57 58 67 85
9 92 302 08 11 12 15
18 35 38 43 45 48 49 53
56 60 66 68 79 85 86
498 514 21 26 30 40 77
80 86 99 617 23 69 70
701 40 57 64 65 813 14
15 17 24 39 40 41 48 50
65 66 67 73 74 84 89 92
93 94 915 16 17 18 32 33
36 37 38 39 40 46 47 51
52 55 60 61 62 67 68 71
73 83 92 93 94
471038 39 56 68 69 70
83 99 121 26 32 76 77 78
79 80 81 85 86 87 89 93
95 97 203 06 07 10 11
12 13 14 15 16 17 21 23
25 37 39 42 44 45 46 47
48 88 89 90 91 92 93 94
95 300 01 02 04 05 06
07 09 10 12 13 14 15 17
19 20 21 22 23 24 25 26
27 28 30 31 32 34 35 36
37 38 39 41 42 43 44 45
46 47 48 49 53 54 56 58
59 60 61 62 63 64 65 67
68 69 71 73 74 75 77 78
79 80 81 82 83 86 87 89
90 91 400 01 02 03 04 45 46
47 48 49 51 52 53 54 55
56 57 58 59 60 62 63 65
66 67 69 71 75 76 78
79 80 81 82 83 84 88 92
93 94 95 96 98 99 500
01 02 03 04 06 08 09 10
13 14 16 18 22 23 66 67
68 69 71 72 73 74 75 76
77 78 80 81 82 84 85 86
88 89 90 93 97 99 600
02 03 04 05 06 08 10 11
12 13 19 20 21 26 30 33
34 35 36 37 40 41 43 44
706 38 53 57 91 800 03
48 49 54 56 57 67 69 910
11 12 13 14 15 16 17 18
1 21 22 23 25 27 29 31
33 34 35 37 38 39 40 41
42 43 44 45 46 47 50 51
